http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

శనివారం 3 అక్టోబర్ 2026

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.
ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828

## తెలుగు రాష్ట్రాల్లో మళ్లీ వర్షాలు



- మండే ఎండల వేళ ఐఎండి గుడ్‌న్యూస్
- కేరళలో అక్టోబర్ 2 నుంచి 7 వరకు విస్తారంగా వర్షాలు
- అక్టోబర్ 4- 6 మధ్య భారీ వర్షాలకు అవకాశం
- తెలంగాణ, ఏపీ, తమిళనాడు, కర్ణాటకలోనూ వానలు
- ఏపీ, రాయలసీమలో బలమైన ఈదురుగాలుల హెచ్చరిక

### డిసెంబర్ 9న రాష్ట్రవ్యాప్తంగా

# సెంట్రల్ కిచెన్లు



- ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల బ్రేక్‌ఫాస్ట్ స్కీమ్ కోసం హరేకృష్ణ ఫౌండేషన్‌తో జున్నా సోలార్ సిస్టమ్స్, చైన్ ల్యాబ్స్ సీఎం సమక్షంలో ఒప్పందం
- దీనిలో భారంగా రూ. 9 కోట్ల విరాళాన్ని అందజేశాయి.
- కమ్యూనిటీ కిచెన్ల ఏర్పాటుకు సంస్థల సాయం
- క్యాలరీలను లెక్కించడానికి యాప్ వినియోగించాలి

హైదరాబాద్

రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో నిర్మిస్తున్న సెంట్రలైజ్డ్ కిచెన్లను డిసెంబరు 9న ప్రారంభించనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడించారు. నవంబర్ 30 నాటికి కిచెన్ల నిర్మాణం పూర్తయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల బ్రేక్‌ఫాస్ట్ స్కీమ్ కోసం హరేకృష్ణ ఫౌండేషన్‌తో జున్నా సోలార్ సిస్టమ్స్, చైన్ ల్యాబ్స్ ఇండియా సంస్థలు సీఎం సమక్షంలో ఒప్పందం చేసుకున్నాయి. నాగర్‌కర్నూల్, వికారాబాద్‌లో కమ్యూనిటీ కిచెన్ల ఏర్పాటుకు ఈ సంస్థలు సహకారం అందించనున్నాయి. జున్నా సోలార్ సిస్టమ్స్ సంస్థ నాగర్‌కర్నూల్‌లో కిచెన్ కోసం రూ.5.17 కోట్ల చెక్కు ఇచ్చింది. వికారాబాద్‌లో సెంట్రలైజ్డ్ కిచెన్ కోసం చైన్ ల్యాబ్స్ - మిగతా3లో

### వివక్ష లేని సమాజ నిర్మాణమే

# ప్రభుత్వ లక్ష్యం

- గాంధీకి వ్యతిరేకంగా ఉన్న గాడ్సే భావజాలాన్ని తిప్పికొట్టాలి
- గాంధీ జయంతి వేడుకల్లో పాల్గొన్న డిప్యూటీ సీఎం భట్టి
- గాడ్సే భావజాలాన్ని ప్రతిఒక్కరూ తిప్పికొట్టాలని పిలుపు
- గాంధీ ఆశయాల స్ఫూర్తితోనే తమ ప్రజా ప్రభుత్వం పాలన
- అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా స్కూళ్ల ఏర్పాటు



హైదరాబాద్

గాంధీ జయంతిని పురస్కరించుకుని జాతిపిత మహాత్మా గాంధీకి తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఘన నివాళులర్పించారు. గాంధీజీ ఆశయాల స్ఫూర్తితోనే రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని, వివక్ష లేని సమాజ నిర్మాణమే తమ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. గాడ్సే భావజాలాన్ని వ్యాప్తి చేస్తూ, స్వాతంత్ర్య ఉద్యమ చరిత్రను వక్రీకరించేందుకు జరుగుతున్న ప్రయత్నాలను ప్రతి ఒక్కరూ ఐక్యంగా తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో టీపీసీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన గాంధీ జయంతి వేడుకల్లో ఉప ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి ఆయన శ్రద్ధాంజలి ఘటించారు. సత్యం, అహింస, శాంతి మార్గాల ద్వారా దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించేలా చేసిన గాంధీజీ ఆశయాలు సదా స్ఫూర్తిదాయకమని ఈ సందర్భంగా - మిగతా3లో



## జాతిపితకు ఘన నివాళి

- మహాత్మా గాంధీకి ప్రధాని మోదీ, రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి నివాళి
- రాజ్‌ఘాట్‌లో బాపూజీకి అంజలి ఘటించిన ప్రధాని మోదీ
- నివాళులర్పించిన ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, స్పీకర్ ఓం బిర్లా
- విజయ్‌ఘాట్‌లో శాస్త్రికి నివాళులర్పించిన ప్రధాని, ప్రముఖులు

## సీఈసీ జ్ఞానేశ్ కుమార్ తప్పుకోవాల్సిందే

- కాక్రోచ్ జనతా పార్టీ డిమాండ్
- ముంబయి శివాజీ పార్క్‌లో భారీ నిరసన
- ముంబయి శివాజీ పార్క్ కేంద్రంగా కాక్రోచ్ జనతా పార్టీ నిరసనలు
- సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్
- సీజేపీకి వ్యతిరేకంగా ముంబైలోనే జెన్ నెక్ట్స్ ముంబై బృందం కూడా ఆందోళనలు



### ప్రజా పాలనకు గాంధీజీ

# ఆశయాలే కీలకం

- మహాత్ముడికి గవర్నర్, సీఎం నివాళులు
- గాంధీ మహాత్ముడి జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని బాపూఘాట్‌లో ఆయన సమాధికి గవర్నర్, సీఎం నివాళులు
- గాంధీ చేసిన సేవలను స్మరించుకున్నారు.
- సత్యం, అహింస, స్వావలంభన, గ్రామ స్వరాజ్యం, సామాజిక సమానత్వం గాంధీ ఆశయాలకు పునాదులు
- గాంధీజీ చూపిన సత్యం, అహింస మార్గంలో శాంతి, సామాజిక న్యాయం, సమానత్వం, అభివృద్ధి దిశగా తెలంగాణను ముందుకు తీసుకెళ్లడమే ప్రభుత్వ లక్ష్యం



హైదరాబాద్

గాంధీ మహాత్ముడి జయంతిని పురస్కరించుకుని హైదరాబాద్ లంగర్‌హౌస్‌లోని బాపూఘాట్ వద్ద ఆయన సమాధికి గవర్నర్ శివప్రతాప్ శుక్లా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులు అర్పించారు. గాంధీ చేసిన సేవలను స్మరించుకున్నారు. వారితో పాటు పలువురు మంత్రులు, ప్రజా ప్రతినిధులు కూడా బాపూజీకి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సీఎం అహింసనే ఆయుధంగా మలచి స్వాతంత్ర్య పోరాటానికి నాయకత్వం వహించిన మహాత్మా గాంధీ మానవాళికి సత్యం, శాంతి, మానవత్వం నేర్పిన మహనీయుడని కొనియాడారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన గాంధీజీ చిత్ర ప్రదర్శనను గవర్నర్, సీఎం రేవంత్ రెడ్డి తిలకించారు. అనంతరం డిజిటల్ మ్యూజియాన్ని గవర్నర్‌తో కలిసి ప్రారంభించారు. ఆ తర్వాత సర్వమత ప్రార్థనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్? గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, పొన్నం ప్రభాకర్, మహ్మద్ అజారుద్దీన్ తదితరులు పాల్గొన్నారు. సత్యం, అహింస, స్వావలంభన, గ్రామ స్వరాజ్యం, సామాజిక సమానత్వం గాంధీ ఆశయాలకు పునాదులని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణలో - మిగతా3లో



## కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం

- 'సర్'లో తొలగించిన అర్హులను ఓటర్ జాబితాలో చేర్చాలని ఆదేశాలు
- దేశవ్యాప్తంగా సర్ ప్రక్రియకు వ్యతిరేకంగా విపక్షాలు నిరసనలు
- దీంతో కీలక ప్రకటన చేసిన కేంద్ర ఎన్నికల సంఘం
- సర్ ప్రక్రియలో తొలగించిన అర్హులైన ఓటర్లను ఓటర్ జాబితాలో చేర్చాలని ఆదేశాలు జారీ

### నామమాత్రంగానే

# స్పందన

- కొత్త ఓటర్ల నమోదుకు 4.43 లక్షల దరఖాస్తులే
- సమయం దగ్గర పడుతున్నా పట్టింపు కరవు
- రాష్ట్రంలో సర్ ప్రక్రియలో భాగంగా మొత్తం 73.39 లక్షల ఓట్లను తొలగించారు
- వీరంతా ఫారం-6 ద్వారా పెద్ద మొత్తంలో రిజిస్టర్ చేసుకుంటారని అధికారులు భావించినా ఇప్పటికీ 4.43 లక్షల మంది మాత్రమే దరఖాస్తు చేసుకున్నారు.



హైదరాబాద్

ప్రత్యేక సమగ్ర సవరణ(సర్)లో ఫిర్యాదులు, అభ్యంతరాలకు గడువు దగ్గర పడుతున్నా ప్రజల నుంచి స్పందన నామమాత్రంగానే కనిపిస్తోంది. వీటిలో ముఖ్యంగా కొత్త ఓటర్ల నమోదు కోసం ఫారం-6కు పెద్ద ఎత్తున దరఖాస్తులు వస్తాయని రాష్ట్ర ఎన్నికల అధికారులు అంచనాలు వేసినా, అవన్నీ తారుమారయ్యాయి. తెలంగాణలో సర్ సర్వేలో - మిగతా3లో

# సీఈసీ జ్ఞానేశ్ కుమార్ తప్పుకోవాల్సిందే

మహారాష్ట్ర రాజధాని ముంబయిలో శుక్రవారం కాక్రోచ్ జనతా పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన జరిగింది. సర్ ప్రక్రియలో అక్రమాలు, అవకతవకలు జరుగుతున్నాయని ఆరోపిస్తున్న సీజేపీ, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తోంది. ఈ క్రమంలోనే అభిజిత్ దీప్కే నేతృత్వంలోని సీజేపీ పిలుపు మేరకు ముంబయి శివాజీ పార్క్‌లో నిరసనకు వేలాది మంది యువకులు, విద్యార్థులు, పౌర సమాజ ప్రతినిధులు తరలివచ్చారు. ఈ ఆందోళనలో గాంధీ కుటుంబానికి చెందిన తుషార్ గాంధీ, ప్రముఖ బాలీవుడ్ నటులు షబానా అజ్మీ, నసీరుద్దీన్ షా, సంగీత దర్శకుడు విశాల్ దద్లానీ కూడా పాల్గొని మద్దతు తెలిపారు. రాజకీయ పార్టీలు శివసేన, మహారాష్ట్ర నవనిర్మాణ్ సేన పార్టీలు కూడా నిరసనకు తమ మద్దతు ప్రకటించాయి. నిరసనకారుల్ని ఉద్దేశించి ప్రసంగించిన సీజేపీ నాయకుడు అభిజిత్ దీప్కే, నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం అసమర్థంగా ఉందని విమర్శించారు. నీట్ పేపర్ లీక్ వ్యవహారంపై జంతర్ మంతర్ వద్ద ఆందోళనలు జరిగిన 2 నెలల వ్యవధిలోనే మరోసారి తాము నిరసన చేపట్టాల్సి వచ్చిందని అన్నారు. మరోవైపు సీఈసీ తప్పక రాజీనామా చేయాల్సిందేనని, నేర విచారణ ఎదుర్కోవాల్సిందేనని దాదర్‌లో జరిగిన నిరసనలో సీజేపీ నాయకుడు అజింక్యా శిందే డిమాండ్ చేశారు. ఇంకా దిల్లీ పోలీసులు మళ్లీ క్రూరంగా ప్రవర్తించారని, మారండి లేకపోతే తామే మారుస్తామని సీజేపీ నాయకుడు సౌరవ్ దాస్ హెచ్చరించారు. అంతకుముందు అక్టోబర్ 2న శివాజీ పార్క్‌లో మధ్యాహ్నం 4 గంటలకు నిరసన చేపడతామని సీజేపీ ముందుగానే హెచ్చరించింది. పోలీసుల నుంచి అనుమతి లభించకపోయినప్పటికీ నిరసన కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో యువత తరలివచ్చింది. నిరసన నేపథ్యంలో శివాజీ పార్క్



పరిసరాల్లో భారీగా పోలీసులు, భద్రతా సిబ్బందిని మోహరించారు. సమీపంలోని దాదర్ రైల్వే స్టేషన్ నుంచి వచ్చే మార్గాల్లో బారికేడ్లను ఏర్పాటు చేశారు. అయినప్పటికీ పెద్ద సంఖ్యలోనే యువత శివాజీ పార్క్ వద్ద నిరసన ప్రాంతానికి చేరుకుంది. జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని కోరుతూ త్రివర్ణ పతాకాలతో పాటు వివిధ ప్లకార్డులను ప్రదర్శించారు.

### సర్‌పై సీజేపీ ఆరోపణలు

ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో పారదర్శకత ఉండాలని సీజేపీ డిమాండ్ చేస్తోంది. 2025 ఓటర్ల జాబితాను మార్చకుండా నిలిపివేయాలని కోరుతోంది. ఇటీవల ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి- సర్ ప్రక్రియ సంబంధించి కొన్ని నిర్ణయాలు, ఉత్తర్వులపై 10 నెలల్లో 14 సార్లు అభ్యంతరం వ్యక్తం చేసినట్లు జాతీయ మీడియా కథనం పేర్కొంది. ఈ నివేదికల ఆధారంగానే పలు ప్రతిపక్ష పార్టీలతో పాటుగా సీజేపీ కూడా సీఈసీ రాజీనామా చేయాలని ఒత్తిడి చేస్తోంది. అయితే మరోవైపు ఎన్నికల సంఘం మాత్రం ఈ ఆరోపణల్ని ఖండించింది. సర్ ప్రక్రియ సహా ఎన్నికల కమిషన్ తీసుకున్న నిర్ణయాలన్నీ ముగ్గురు సభ్యుల ఎన్నికల కమిషన్ ఏకగ్రీవంగానే తీసుకున్నవని స్పష్టం చేసింది.

సీజేపీ చేపట్టిన నిరసనపై మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ స్పందించారు. ఎన్నికల సంఘం కమిషనర్లు ఇప్పటికే అన్ని అనుమానాలకు వివరణ ఇచ్చారని, ప్రతిపక్షాలు నకిలీ కథనాలు వ్యాప్తి చేస్తున్నాయని, దీనిని ప్రజలు నమ్మరని వ్యాఖ్యానించారు. మరోవైపు మహారాష్ట్ర మంత్రి, బీజేపీ నేత ఆశిష్ షెలార్ కూడా సీజేపీ నిరసనలపై తీవ్ర స్థాయిలో విరు చుకుపడ్డారు. ఈ ఆందోళనలను రాజ్యాంగ విరుద్ధ చర్యగా అభివర్ణించారు. సర్ ప్రక్రియపై ఏమైనా అభ్యంత రాలు ఉన్న ట్లయితే న్యాయపరంగా, రాజ్యాంగ బద్ధంగా ఎదుర్కోవాలని, వీధుల్లోకి వచ్చి అరాచకం సృష్టించడం సరికాదన్నారు.

### జెన్ నెక్ట్స్ ముంబయి కౌంటర్ ప్రొటెస్ట్

మరోవైపు కాక్రోచ్ జనతా పార్టీ నిరసనలకు వ్యతిరేకంగా 'జెన్ నెక్ట్స్ ముంబయి' పేరిట ఓ వర్గం అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన చేపట్టింది. సీజేపీ నాయకులు రాజ్యాంగాన్ని దిగజార్చేలా మాట్లాడుతున్నారని, రాజ్యాంగ పరిరక్షణ కోసమే తాము ఇక్కడ శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్నట్లు సదరు బృందం ప్రతినిధులు చెప్పుకొచ్చారు. ఈ క్రమంలోనే పోలీసులు పరిస్థితుల్ని నిశితంగా పరిశీలిస్తూ శాంతిభద్రతలను పర్యవేక్షిస్తున్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో మళ్లీ వర్షాలు

వర్షాకాలంలో కూడా సమ్మర్‌లా ఎండలు మండుతుండగా, భారత వాతావరణ శాఖ (ఐఎండీ) తీపి కబురు అందించింది! నైరుతి రుతుపవనాల ఉపసంహరణ ఉత్తర భారతంలో కొనసాగుతున్నా, దక్షిణాది రాష్ట్రాల్లో మాత్రం వర్షాలు కురిసే పరిస్థితులు కనిపిస్తున్నాయని తెలిపింది. కేరళ నుంచి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక వరకు పలు ప్రాంతాల్లో అక్టోబర్ 7 వరకు వానలు పడే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ వెల్లడించింది. ముఖ్యంగా కేరళ, మాహే ప్రాంతాల్లో అక్టోబర్ 2 నుంచి 7 వరకు విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని, అక్టోబర్ 4 నుంచి 6 మధ్య కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు పడొచ్చని అంచనా వేసింది.

### తెలుగు రాష్ట్రాల్లోనూ వర్షాలు

తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లో వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. కోస్తాంధ్ర, రాయలసీమలో అక్టోబర్ 2 నుంచి వర్షాలతో పాటు బలమైన గాలులు వీచే అవకాశం ఉంది. ఆ పరిస్థితి అక్టోబర్ 5 వరకు కొనసాగే అవకాశం ఉందని ఐఎండీ హెచ్చరించింది. తెలంగాణలోనూ అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశముందని చెప్పింది. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాలపై ఏర్పడుతున్న వాతావరణ పరిస్థితుల ప్రభావంతో రాబోయే రోజుల్లో వర్షాల విషయంలో మార్పులు కనిపించొచ్చని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది.

### తమిళనాడులో గాలుల వేగం

తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్ ప్రాంతాల్లో కూడా వర్షాలు



కురిసే అవకాశం ఉంది. అక్టోబర్ 2న కేరళ, లక్షద్వీప్, తమిళనాడు ప్రాంతాల్లో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. తమిళనాడుతో పాటు కోస్తాంధ్ర, రాయలసీమలోనూ వాతావరణం మారే అవకాశం ఉంది. వర్షాలతో పాటు ఈదురుగాలులు వీచే అవకాశం ఉండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ పరిస్థితులను గమనించాలని అధికారులు సూచిస్తున్నారు.

### కర్ణాటకలోనూ వానలు

కోస్తా కర్ణాటకలో అక్టోబర్ 2న విస్తారంగా వర్షాలు పడే అవకాశం ఉంది. దక్షిణ కర్ణాటకలో అక్టోబర్ 5న అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. దీంతో బెంగళూరు సహా దక్షిణ కర్ణాటకలోని కొన్ని ప్రాంతాల్లో వాతావరణం మారొచ్చు. మహారాష్ట్రలోని కోంకణ్, గోవా, మధ్య మహారాష్ట్ర ప్రాంతాల్లోనూ అక్టోబర్ 7 వరకు అక్కడక్కడ వర్షాలు పడే అవకాశం ఉంది.

### ఈశాన్య రాష్ట్రాల్లోనూ వర్షాలు

దక్షిణాదితో పాటు ఈశాన్య రాష్ట్రాల్లోనూ వర్షాల పరిస్థితి కొనసాగనుంది. అరుణాచల్ ప్రదేశ్, అసోం, మేఘాలయ, నాగాలాండ్, మణిపూర్, మిజోరం, త్రిపురలో అక్టోబర్ 2 నుంచి 7 వరకు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. అక్టోబర్ 2న ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడొచ్చని ఐఎండీ తెలిపింది. అరుణాచల్ ప్రదేశ్‌లో కొన్ని చోట్ల భారీ వర్షం పడే అవకాశం ఉంది. ఒడిశా, బంగాల్, సిక్కిం, అండమాన్ నికోబార్ దీవుల్లో అక్టోబర్ 2 నుంచి 7 వరకు వర్షాలు పడొచ్చు. బిహార్, జార్ఖండ్‌లో అక్టోబర్ 5 నుంచి 7 మధ్య అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఛత్తీస్‌గఢ్‌లోనూ అక్టోబర్ 2 నుంచి 7 వరకు వర్షాలు పడే అవకాశం ఉంది.

### ఉత్తరాదిలో రుతుపవనాల వెనక్కి ప్రయాణం

అదే సమయంలో ఉత్తర భారతంలో నైరుతి రుతుపవనాల ఉపసంహరణ కొనసాగుతోంది. పంజాబ్, హరియాణా, రాజస్థాన్, ఉత్తర్?ప్రదేశ్, గుజరాత్, మధ్యప్రదేశ్‌లోని మరిన్ని ప్రాంతాల నుంచి రుతుపవనాలు త్వరలో వెనక్కి వెళ్లే అవకాశం ఉంది. జమ్ముకశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లోనూ రుతుపవనాల ప్రభావం తగ్గుతోంది. అలా ఉత్తర భారతంలో వానలు తగ్గి వాతావరణం పొడిగా మారుతున్నా, దక్షిణ భారతంలో మాత్రం అక్టోబర్ మొదటి వారం వరకు వర్షాల ప్రభావం కొనసాగే పరిస్థితి కనిపిస్తోంది. ముఖ్యంగా కేరళ, కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో రాబోయే రోజుల్లో వాతావరణ మార్పులను గమనించాల్సి ఉంటుంది.

# జాతిపితకు ఘన నివాళి

జాతిపిత మహాత్మా గాంధీ 157వ జయంతి, మాజీ ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా కార్యక్రమాలు జరిగాయి. దిల్లీలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్, ప్రధాని నరేంద్ర మోదీ సహా పలువురు ప్రముఖులు గాంధీ, శాస్త్రికి నివాళులర్పించారు. ఉదయం రాజ్‌ఘాట్‌కు చేరుకున్న వారు గాంధీజీ స్మారకం వద్ద పుష్పాంజలి ఘటించారు. అనంతరం విజయ్‌ఘాట్‌ను సందర్శించి లాల్‌బహదూర్ శాస్త్రికి నివాళులర్పించారు. రాజ్‌ఘాట్‌లో నిర్వహించిన సర్వధర్మ ప్రార్థనలోనూ ప్రముఖులు పాల్గొన్నారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, దిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ తరణ్‌జిత్ సింగ్ సంధు, కేంద్ర మంత్రులు మనోహర్ లాల్ ఖట్టర్ తదితరులు మహాత్మా గాంధీకి పుష్పాంజలి ఘటించారు. దిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు.

### శాంతి, అహింస మరింత అవసరం

గాంధీ జయంతి సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము 'ఎక్స్' వేదికగా సందేశాన్ని పంచుకున్నారు. మహాత్మా గాంధీ జీవితం, ఆదర్శాలకు ప్రపంచవ్యాప్తంగా ఎంతో గౌరవం ఉందన్నారు. ప్రస్తుతం ప్రపంచంలోని అనేక ప్రాంతాల్లో యుద్ధాలు, సంఘర్షణలు కొనసాగుతున్న నేపథ్యంలో గాంధీ శాంతి, అహింస సందేశానికి మరింత ప్రాధాన్యం ఏర్పడిందని పేర్కొన్నారు. దేశ ప్రజల తరపున గాంధీకి గౌరవపూర్వక నివాళులు అర్పిస్తున్నట్లు రాష్ట్రపతి తెలిపారు. సహానుభూతి, సమ్మిళిత విధానాలకు ప్రాధాన్యతనిస్తూ 2047 నాటికి 'వికసిత్ భారత్' లక్ష్యం దిశగా దేశం ముందుకు సాగుతోందన్నారు. ఈ లక్ష్యం అందరి సంక్షేమాన్ని కోరుకునే గాంధీ 'సర్వోదయ' స్ఫూర్తిని ప్రతిబింబిస్తుందని చెప్పారు. నైతిక ప్రవర్తన, క్రియాశీల భాగస్వామ్యంతో శక్తివంతమైన, అభివృద్ధి చెందిన, ఆత్మనిర్భర్ భారత్ నిర్మాణానికి నిబద్ధతను పునరుద్ఘాటించాలని పిలుపునిచ్చారు.

### బాపూజీ జీవితం మార్గదర్శకం

ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ కూడా గాంధీకి నివాళులర్పించారు. మహాత్మా గాంధీ జీవితం, సందేశం శాంతి, కరుణ, నిస్వార్థం, సేవాభావాలకు శాశ్వత దిక్సూచిగా నిలుస్తాయని పేర్కొన్నారు. గాంధీ ఆశించిన విలువలకు కట్టుబడి, న్యాయబద్ధమైన, సామరస్యపూర్వకమైన, సమ్మిళిత సమాజ నిర్మాణానికి అంకితం కావాలని పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీ గాంధీకి నివాళులర్పిస్తూ 'ఎక్స్'లో సందేశం పంచుకున్నారు. బాపూజీ జీవితం మొత్తం సత్యం, అహింస, కరుణ, సేవలకు మార్గదర్శిగా నిలిచిందన్నారు. ఆయన సందేశాలు ప్రతి యుగంలో మానవాళికి మార్గనిర్దేశం చేస్తూనే ఉంటాయని పేర్కొన్నారు. గాంధీ కాలాతీత సందేశం మనల్ని ఉత్తమ సమాజం, సమైక్య భారత్ వైపు నడిపిస్తూనే ఉండాలని అన్నారు. గాంధీ ఆలోచనలు ప్రపంచవ్యాప్తంగా ప్రజలను ప్రేరేపించాయని ప్రధాని పేర్కొన్నారు. మానవాళితో పాటు గాంధీ ఆలోచనల ప్రవాహం కొనసాగుతున్నంత కాలం అవి ఎప్పటికీ ప్రాసంగికంగానే ఉంటాయని అన్నారు. గాంధీజీ స్వదేశీ, ఖాదీకి ఇచ్చిన ప్రాధాన్యతను గుర్తుచేస్తూ అక్టోబర్ 2న కనీసం ఒక ఖాదీ ఉత్పత్తిని కొనుగోలు చేసి 'ఇది స్వదేశీ' అని గర్వంగా చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

### శాస్త్రి సేవలను గుర్తుచేసుకున్న ప్రధాని

లాల్‌బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా ప్రధాని మోదీ ఆయనకు నివాళులర్పించారు. శాస్త్రి నిరాడంబరత, దేశం పట్ల అంకితభావం ఎంతో స్ఫూర్తిదాయకమని అన్నారు. మరో వీడియో సందేశంలో శాస్త్రి ఇచ్చిన 'జై జవాన్, జై కిసాన్' నినాదాన్ని గుర్తుచేశారు. దేశ సైనికులు, రైతులకు ఆయన అందించిన స్ఫూర్తిని ప్రస్తావించారు. వినయపూర్వకమైన వ్యక్తిత్వం కలిగినప్పటికీ శాస్త్రి దృఢమైన నాయకుడని ప్రధాని పేర్కొన్నారు. దేశం పట్ల ఆయనకున్న నిస్వార్థ భక్తి, ప్రధాన మంత్రిగా తన స్వల్ప పదవీకాలంలో దేశానికి సేవలందిం చేందుకు దోహదపడిందన్నారు. ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ విజయ్‌ఘాట్‌కు వెళ్లి శాస్త్రికి నివాళులర్పించారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే కూడా గాంధీజీకి నివాళులర్పించారు. సత్యం, అహింస, సామరస్యం, న్యాయం అనే గాంధీజీ సూత్రాలపై నిలబడటమే ఆయనకు నిజమైన నివాళి అని పేర్కొన్నారు.

### దేశవ్యాప్తంగా పలు కార్యక్రమాలు

గాంధీ జయంతిని పురస్కరించుకుని దిల్లీలోని కర్తవ్య భవన్-1 సమీపంలో నిర్వహించిన శ్రమదాన్ కార్యక్రమంలో కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా పాల్గొన్నారు. పరిసరాలను స్వయంగా పరిశుభ్రం చేశారు. గురుగ్రామ్‌లో హరియాణా ముఖ్యమంత్రి నాయబ్ సింగ్ సైనీ 'స్వచ్ఛ భారత్ అభియాన్'లో పాల్గొని నగరాన్ని పరిశుభ్రంగా ఉంచాలని ప్రజలకు పిలుపునిచ్చారు. విజయవాడలో 'స్వచ్ఛతా హి సేవా'లో భాగంగా 'స్వచ్ఛథాన్ 2026' నిర్వహించారు. ఒడిశాలోని పూరీలో పద్మశ్రీ సుదర్శన్ పట్నాయక్ శాండ్ ఆర్ట్ ఇన్‌స్టిట్యూట్ విద్యార్థులు గాంధీ జయంతిని పురస్కరించుకుని ఇసుక యానిమేషన్ రూపొందించారు. ఈ కళాకృతిని సిద్ధం చేయడానికి సుమారు 30 నిమిషాలు పట్టిందని విద్యార్థులు తెలిపారు. జైపూర్‌లో రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ గాంధీజీ, శాస్త్రికి నివాళులర్పించారు. మోహన్‌దాస్ కరంచంద్ గాంధీ 1869 అక్టోబర్ 2న గుజరాత్‌లోని పోర్‌బందర్‌లో జన్మించారు. ఆయన జయంతిని భారత్‌లో గాంధీ జయంతిగా జరుపుకొంటారు. ఐక్యరాజ్యసమితి ఈ రోజును 'అంతర్జాతీయ అహింసా దినోత్సవం'గా గుర్తించింది. లాల్‌బహదూర్ శాస్త్రి 1904 అక్టోబర్ 2న ఉత్తర్‌ప్రదేశ్‌లోని మొఘల్‌సరాయ్‌లో జన్మించారు. 1964 నుంచి 1966 వరకు భారత ప్రధానమంత్రిగా సేవలందించారు.

## కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం

ఎస్ఐఆర్‌పై వివాదం వేళ కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. ఓటర్ల జాబితా సవరణ పూర్తైన ప్రాంతాలలో తొలగించిన, విస్మరించిన అర్హులైన కొత్త ఓటర్లను తక్షణమే ఓటరు జాబితాలో చేర్చేందుకు ఒక ప్రత్యేక డ్రైవ్‌ను ప్రారంభించాలని రాష్ట్ర ఎన్నికల అధికారులను ఆదేశించింది. దీంతో తాజాగా సర్ ప్రక్రియలో తొలగించిన ఓట్లు మళ్లీ ఓటర్ల జాబితాలో చేరనున్నాయి. అలాగే కొత్తగా 18 ఏళ్లు నిండినవారు తొలిసారి ఓటు నమోదు చేసుకునేందుకు అవకాశం లభించనుంది. ఎస్ఐఆర్ ప్రక్రియపై దేశవ్యాప్త ఆందోళనలు, నిరసనల నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం దిగొచ్చింది. చట్ట విరుద్ధంగా ఓట్ల తొలగింపు, కొత్త ఓటర్ల నమోదులో అవకతవకలు జరిగాయంటూ సర్ ప్రక్రియను యువత, ప్రతిపక్షాలు తీవ్ర స్థాయిలో వ్యతిరేకించడంతో ఈసీ గతంలో తీసుకున్న నిర్ణయాలను ఒక్కొక్కటిగా వెనక్కి తీసుకుంటోంది. ఇటీవల ఫారం-6 రూల్స్‌లో మార్పులు చేసింది.

## సీఈసీని తొలగించాలంటూ జంతర్ మంతర్ నిరసనలు



కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించాలని డిమాండ్ చేస్తూ ఆప్, యూత్ కాంగ్రెస్, పలు స్టూడెంట్ యూనియన్‌లు శుక్రవారం జంతర్ మంతర్ వద్ద నిరసనలు చేపట్టాయి. 'సేవ్ డెమొక్రసీ' పేరుతో చేపట్టిన ఈ ఆందోళనలకు దిల్లీ పోలీసులు అనుమతి నిరాకరించినప్పటికీ, యూత్ కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) వెనక్కు తగ్గలేదు. దీనితో జంతర్ మంతర్ వద్దకు చేరుకున్న ఆప్ నేతలు ఆతిశీని, సౌరభ్ భరద్వాజ్‌ను, సుమారు 150 మంది ఆప్?, యూత్ కాంగ్రెస్ కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దీనితో అక్కడ తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసులు, ఆందోళనకారుల మధ్య తోపులాట జరిగింది. వారిని అడ్డుకునేందుకు పోలీసులు లాఠీ ఛార్జ్ చేశారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ద్వారా అక్రమంగా ఓటర్లను పెద్ద ఎత్తున తొలగించారంటూ సీఈసీ జ్ఞానేశ్‌కుమార్‌పై ప్రతిపక్షాలు ఆరోపణలు చేస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ఆయన సీఈసీ పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం జంతర్ మంతర్ వద్ద యూత్ కాంగ్రెస్, ఆప్ కార్యకర్తలు నిరసనలు చేపట్టారు. దీనితో అనుమతి లేకుండా నిరసనలు చేస్తున్నారంటూ దిల్లీ ఆప్ అధ్యక్షుడు సౌరభ్ భరద్వాజ్, ఎమ్మెల్యే సంజీవ్ ఝాలను దిల్లీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మరోవైపు జంతర్ మంతర్ వద్దకు వెళ్లకుండా ఆప్ నేత, రాజ్యసభ ఎంపీ సంజయ్ సింగ్‌ను నార్త్ అవెన్యూ వద్ద పోలీసులు అడ్డుకున్నారు. తాము శాంతియుతంగా నిరసన తెలుపుతున్నప్పటికీ, తనను, ఝాను పోలీసులు అదుపులోకి తీసుకున్నారని ఆప్ నేత భరద్వాజ్ ఎక్స్ వేదికగా ఓ పోస్టు పెట్టారు. తమను అరెస్టు చేసినప్పటికీ, ఆందోళనలు కొనసాగించేందుకు, జంతర్ మంతర్ వద్దకు చేరుకోవాలని ఆప్ పార్టీ కార్యకర్తలు, మద్దతుదారులను ఆయన కోరారు. తమ నిరసనలకు అనుమతి లేదని పోలీసులు చెప్పారని, అయితే ప్రజాస్వామ్యంలో తన నిరసనలు చేయడానికి అనుమతి అవసరమా అని ఆయన ప్రశ్నించారు. "సుమారు వారం రోజుల క్రితమే తాము జంతర్ మంతర్ వద్ద నిరసనలకు అనుమతి కోరుతూ పోలీసులకు లేఖ ఇచ్చాం. అయినప్పటికీ వారు అనుమతి ఇవ్వలేదు. అందుకే మా ఆందోళనలను వ్యక్తం చేయడానికి, మా ప్రజాస్వామ్య హక్కును వినియోగించుకుంటున్నాం" అని సౌరభ్ భరద్వాజ్ పేర్కొన్నారు. జంతర్ మంతర్ సమీపంలోని పలు మెట్రో స్టేషన్లను మూసివేశారని, అందువల్ల ప్రజలు సమీపంలో తెరచి ఉన్న మెట్రో స్టేషన్లలో ప్రయాణించాలని, వీలైతే నిరసన ప్రదేశానికి నడిచి వెళ్లాలని ఆయన కోరారు.

### ఇంటర్నెట్ సేవలు బంద్

ఆప్, విద్యార్థి సంఘాలు జంతర్ మంతర్ వద్ద నిరసనలు చేపట్టనున్నట్లు ముందే ప్రకటించిన నేపథ్యంలో, శుక్రవారం పోలీసులు ముందు జాగ్రత్త చర్యగా భద్రతను కట్టుదిట్టం చేశారు. దిల్లీలోని రాజీవ్ చౌక్, సెంట్రల్ సెక్రటేరియట్, జంతర్ మంతర్ సహా 12 స్టేషన్లలో ప్రవేశ, నిష్క్రమణ మార్గాలను మూసివేశారు. అంతేకాదు జంతర్ మంతర్ పరిసరాల్లో ఇంటర్నెట్ సేవలు కూడా నిలిపివేశారు. జనపథ్, పటేల్ చౌక్, సెంట్రల్ సెక్రటేరియట్, బారాఖంబా, సేవ్ తీర్థ్, మండి హౌస్, లోక్ కల్యాణ్ మార్గ్, ఐఎన్ఏ, చావ్రి బజార్, రామకృష్ణ ఆశ్రమ్ మార్గ్, దిల్లీ స్టేషన్లను తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు మూసివేస్తున్నట్లు డీఎంఆర్‌సీ సోషల్ మీడియా వేదికగా వెల్లడించింది. అయితే రాజీవ్‌చౌక్, మండి హౌస్, దిల్లీ, సెంట్రల్ సెక్రటేరియట్ స్టేషన్లలో ఇంటర్‌ఛేంజ్ సౌకర్యం ఉందుబాటులో ఉంటుందని స్పష్టం చేసింది. ఆప్, ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్, నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా, ఇండియన్ యూత్ కాంగ్రెస్ జంతర్ మంతర్ వద్ద నిరసనలు చేపట్టాయి. అయితే ఈ నిరసనలకు ముందుగా పోలీసులు అనుమతి నిరాకరించారు. సున్నితమైన ప్రదేశాల్లో కేంద్ర సాయుధ బలగాలను మోహరించారు. రాకపోకలను నియంత్రించడానికి, అనధికారిక సమావేశాలను నిరోధించడానికి బారికేడ్లు ఏర్పాటు చేశారు.

## ప్రపంచానికి భారత ఆధ్యాత్మిక జ్ఞానం పరిష్కారం చూపుతుంది: మోహన్ భగవత్



భారతదేశంలో ధర్మం, దేశం వేర్వేరు కావని, ప్రపంచం ఎదుర్కొంటున్న అనేక సవాళ్లకు భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానమే పరిష్కారం చూపగలదని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) సర్ సంఘచాలక్ మోహన్ భగవత్ పేర్కొన్నారు. శుక్రవారం నిర్వహించిన అఖిల భారత విహార్ సేవా గ్రూప్ 14వ మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా భగవత్ మాట్లాడుతూ, "మన దేశం, ధర్మం పరస్పర భిన్నమైనవి కావు. దేశానికి ధర్మమే ప్రాణాధారం, ధర్మమే దేశాన్ని సుస్థిరపరుస్తుంది. ఈ రెండూ ఒకదానిపై ఒకటి ఆధారపడి ఉన్నాయి" అని స్పష్టం చేశారు. నేడు ప్రపంచం అభివృద్ధి-పర్యావరణ పరిరక్షణ, వ్యక్తిగత స్వేచ్ఛ-కుటుంబ వ్యవస్థ, మత విశ్వాసం-సంఘర్షణ వంటి అనేక వైరుధ్యాలతో సతమతమవుతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. "ప్రపంచం ప్రస్తుతం అస్తవ్యస్తంగా ఉంది. ఏ ఆనందమూ పరిపూర్ణంగా లభించడం లేదు. ఎక్కడా సమతుల్యత కనిపించడం లేదు, అతివాదం పెచ్చరిల్లుతోంది" అని ఆయన విశ్లేషించారు. ఇలాంటి సంక్లిష్ట పరిస్థితులకు పరిష్కారం కోసం ప్రపంచం భారతదేశం వైపు ఆశగా చూస్తోందని భగవత్ అన్నారు. "ఈ సమస్యల నుంచి గట్టెక్కించే మార్గం భారత్ నుంచే వస్తుందని ప్రపంచ దేశాలకు తెలుసు" అని ఆయన వ్యాఖ్యానించారు. వేదాలు, ఉపనిషత్తులు, రామాయణం భారతాలు, భగవద్గీతతో పాటు జైన ఆగమాలు, త్రిపిటకాలు, గురు గ్రంథ్ సాహిబ్ వంటి అత్యున్నత జ్ఞాన సంపద మన దేశానికి ఉందని గుర్తుచేశారు. ఈ జ్ఞానాన్ని పుణికిపుచ్చుకున్న వారిని, వారి సంప్రదాయాలను కాపాడటం కేవలం ఒక మతపరమైన బాధ్యత మాత్రమే కాదని, అది సమస్త మానవాళికి చేసే సేవ అని కొనియాడారు. "మీరు కేవలం ఒకరి ప్రాణాన్ని కాపాడటం లేదు, మొత్తం మానవజాతి సురక్షిత భవిష్యత్తును రక్షిస్తున్నారు" అని భగవత్ ఉద్ఘాటించారు.

## హైదరాబాద్-విజయవాడ హైవేపై నిర్మాణ పనులు
# రహదారులపైనే సగం గడిచిపోతున్న 'లాంగ్ వీకెండ్'!

వారాంతపు రోజులు, వరుస సెలవులు వచ్చినప్పుడు హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై వాహనదారులకు ట్రాఫిక్ ఇబ్బందులు తప్పడం లేదు. వాహనాల రద్దీ పెరగడంతో పాటు హైవేపై బ్లాక్‌స్పాట్లలో అండర్‌పాస్ వంతెనలు, సర్వీసు రోడ్ల నిర్మాణాల్లో జరుగుతున్న జాప్యమే దీనికి ప్రధాన కారణంగా చెప్పవచ్చు. యాదాద్రి-భువనగిరి జిల్లా దండుమల్కాపురం పరిధిలో గుంతలుగా మారిన టోల్ రోడ్డును పూర్తిగా తొలగించి కొత్తగా తారు వేస్తున్నారు. ఇక్కడ రోడ్డు పనులు జరుగుతున్న నేపథ్యంలో వాహనాలు కిలోమీటర్ల మేర నిలిచిపోతున్నాయి. శుక్రవారం గాంధీ జయంతి, శని, ఆదివారాలు సెలవు కావడంతో గురువారం సాయంత్రం నుంచే భాగ్యనగర వాసులు సొంతూళ్లకు పయనమయ్యారు. వాహనాలను సర్వీస్ రోడ్డు మీదుగా పంపించడం, వాహనాలు అకస్మాత్తుగా నిలిచిపోవడంతో ట్రాఫిక్ తరచూ కిలోమీటర్ల పొడవున నిలిచిపోతుంది.



**కిలోమీటర్ల మేర నిలిచిన వాహనాలు**

హైదరాబాద్ – విజయవాడ హైవేపై గురువారం సాయంత్రం భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. వరుసగా మూడు రోజులు సెలవుల నేపథ్యంలో ప్రజలు సొంతూళ్లకు ప్రయాణమవగా, హైవే వెంట రోడ్డు పనులు జరుగుతుండటంతో రద్దీ పెరిగింది. చౌటుప్పల్ మండల పరిధిలోని తూప్రాన్ పేట – కొయ్యలగూడెం మధ్య భారీ ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. దీంతో ఆ ప్రాంతంలో ఇరువైపులా కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. దీంతో ట్రాఫిక్ నెమ్మదిగా ముందుకు కదిలింది.

**ఒకే రోడ్డుపై ఎదురెదురుగా వాహనాలు**

తూప్రాన్‌పేట నుంచి బొర్రలగూడెం వరకు నేషనల్ హైవేపై తారు వేసే పనులు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో హైదరాబాద్ నుంచి విజయవాడ ప్రయాణించే వాహనాలు హైదరాబాద్ వైపు ప్రయాణించే రోడ్డులోనే మళ్లించారు. దీంతో ట్రాఫిక్ సమస్య మరింత జఠిలంగా మారింది. ఈ రహదారిపై రోజుకు దాదాపుగా 40 వేల వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. విజయవాడ వైపు వెళ్లే రహదారిపై నిర్మాణ పనులు జరుగుతుండటంతో అటువైపు వెళ్లే 20 వేల వాహనాలను దారి మళ్లించడంతో రద్దీ ఏర్పడింది.

**వీలైనంత వేగంగా పరిష్కరించాలి**

హైదరాబాద్ వైపు వెళ్లే రోడ్డు పైనే తాత్కాలిక బారికేడ్లను ఏర్పాటు చేసి విజయవాడ వైపునకు కూడా ఎదురెదురుగా వాహనాలను నడిపిస్తున్నారు. ఈ రోడ్డు సరిపోకపోవడంతో తూప్రాన్‌పేట నుంచి బొర్రలగూడెం వరకు నాలుగు కిలోమీటర్ల దూరం ప్రయాణించేందుకు గంటన్నరకు పైగా సమయం పడుతోంది. చౌటుప్పల్ పట్టణంలో ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం జరుగుతుండడంతో ఇక్కడ సైతం ట్రాఫిక్ రద్దీ కొనసాగుతోంది. నిర్మాణ పనులు వేగవంతం చేసి ట్రాఫిక్ సమస్యను వీలైనంత వేగంగా పరిష్కరించాలని వాహనదారులు కోరుతున్నారు.

## రాష్ట్రంలో ఆటో ఛార్జీలు పెంపు
# కనీస ఛార్జీ రూ.30, ఆపై కిలోమీటర్‌కు రూ.14

తెలంగాణలో ఆటో ఛార్జీలు పెంచుతూ రవాణాశాఖ ఉత్తర్వులు జారీచేసింది. సుమారు పన్నెండేళ్ల తర్వాత ఆటోచార్జీలు పెరిగాయి. 1.6 కి.మీ. వరకు ఆటో కనీస ఛార్జ్ రూ.30 గా ఉండనుంది. కనీస ఛార్జ్ తర్వాత ప్రతి కిలోమీటర్‌కు రూ.14 వసూలు చేయనున్నారు. ప్రతి నిమిషానికి ఆటో డిటెన్షన్ ఛార్జీలు 75 పైసలుగా నిర్ణయించారు. అర్హత ఉన్న ప్రతి లగేజీ ప్యాకేజీకి ఛార్జీ 25 పైసల నుంచి 50 పైసలకు పెంచారు. గరిష్ఠ లగేజీ పరిమితి 100 కిలోలుగానే కొనసాగించారు. రాత్రి 11 నుంచి తెల్లవారుజామున 5 వరకు ఒకటిన్నర శాతం అదనపు ఛార్జీలు వసూలు చేసేందుకు అనుమతి ఇచ్చారు. మూడు నెలల్లోపు డిజిటల్ మీటర్లు ఏర్పాటు చేసుకోవాల్సి ఉంటుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ మేరకు రవాణా శాఖ ఉత్తర్వులు జారీచేసింది.



అసలేం జరిగిందంటే

ఆటో కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, ఆగస్టు 23 నుంచి బంద చేయాలని రాష్ట్ర ఆటో, యాప్ ఆధారిత రవాణా సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ గతంలో వెల్లడించింది. దీంతో ఆగస్టు 22వ తేదీన కార్మికులతో ప్రభుత్వం సుదీర్ఘ చర్చలు జరిపింది. ప్రభుత్వం తరఫున రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్?, అధికారులు చర్చల్లో పాల్గొన్నారు. ఆటో కార్మికుల డిమాండ్ల పట్ల ప్రభుత్వం సానుకూలంగా ఉందని మంత్రి వారికి హామీ ఇచ్చారు. ఆర్టీసీ ఎలక్ట్రిక్ ఆటోలను కొనుగోలు చేయనుందనే వార్తల్లో వాస్తవం లేదని స్పష్టం చేశారు. మంత్రి హామీతో బంద్ విరమించిన కార్మికులు, వారి ప్రతిపాదనలను రవాణా శాఖకు పంపారు. దీనిపై ఏర్పాటైన అధికారుల కమిటీ ఛార్జీల పెంపుపై సెప్టెంబర్ నెలలో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది.

**2014 తరువాతే మళ్లీ ఇప్పుడే**

కమిటీ నివేదిక ప్రకారం ఆటో చార్జీలను పెంచుతూ రవాణాశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ఆటో చార్జీల పెంపు పై రవాణాశాఖ ప్రత్యేక కార్యదర్శి వికాస్ రాజ్ జీవో విడుదల చేశారు. సవరించిన చార్జీల ప్రకారం... మీటర్ల రీసెట్టింగ్‌కు 3 నెలల గడువు ఇచ్చినట్లు రవాణాశాఖ స్పష్టం చేసింది. పెరిగిన ఇంధనం, వాహన నిర్వహణ, ఇన్సూరెన్స్, ఇతర నిర్వహణ ఖర్చుల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించారు. ఆటో డ్రైవర్లకు సముచిత ఆదాయం కల్పించడంతో పాటు ప్రయాణికులకు భారం కాకుండా ఛార్జీల సవరణ చేసినట్లు రవాణాశాఖ వెల్లడించింది. 2014 తర్వాత తొలిసారిగా ఆటో ఛార్జీల సవరణ చేశారు. ఆటోవాలాలు, యూనియన్ల విజ్ఞప్తి మేరకు చార్జీల సవరణ చేసినట్లు రవాణాశాఖ ప్రకటించింది.

## మందులపై ఇష్టారీతిన ఎమ్మార్పీ రేట్లు
# కొనలేక రోగులకు తప్పని ఇక్కట్లు

మెడికల్ షాప్ నిర్వాహకులు గరిష్ఠ చిల్లర ధర(ఎమ్మార్పీ)ను అడ్డం పెట్టుకొని మందులను ఇష్టం వచ్చిన ధరలకు అమ్ముతున్నారు. రోగుల అవసరాన్ని ఆసరాగా తీసుకొని పావలా పైసల కన్నా తక్కువకు దొరికే మందులను కూడా రూపాయిగా ధర ముద్రించి రోగులకు కట్టబెడుతూ వారి క్యాష్? కౌంటర్లు నింపుకుంటున్నారు. ఇటీవల ఈ తరహా ఉదంతాలు రాష్ట్రవ్యాప్తంగా వెలుగుచూస్తున్నాయి. ఎమ్మార్పీపై నియంత్రణ లేకపోవడంతో విచ్చలవిడిగా విక్రయిస్తూ పేదవాళ్ల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు.



**ఇటీవల వెలుగుచూసిన పలు ఘటనలివి**

వనపర్తి జిల్లాలోని పెబ్బేరు మండలంలోని ఓ గ్రామానికి చెందిన వృద్ధుడికి క్యాన్సర్ వచ్చింది. దీంతో కుటుంబ సభ్యులు మెరుగైన చికిత్స కోసం అతన్ని హైదరాబాద్ తీసుకెళ్లారు. రోజువారీ మందుల కోసం నెలకు రూ.27 వేలు ఖర్చు అవుతున్నాయి. ఈ క్రమంలో ఓ మెడికల్ ఏజెన్సీని సంప్రదించగా అవే మందులు రూ.7 వేలకే లభించాయి. అయితే వారికి తెలిసిన ఓ మెడికల్ రిటైలర్ అవే మందులను కేవలం రూ.5 వేలకు కూడా అందించడం గమనార్హం.

వనపర్తి పట్టణానికి చెందిన ఓ వ్యక్తి ప్రైవేట్ ఆసుపత్రిలో పరీక్షలు చేయించుకోగా డాక్టర్ 15 రోజులపాటు మందులు వినియోగించాలని సూచించారు. అదే హాస్పిటల్? ఫార్మసీలో వైద్యుడు సూచించిన మాత్రలకు రూ.5 వేలు అవుతుందని చెప్పారు. కానీ వేరే కంపెనీ తయారు చేసిన అవే మందులు ఓ జెనరిక్ మందుల దుకాణంలో రూ.500కే లభించాయి.

**ఎక్కువ ధరలు ముద్రించి గోల్‌మాల్**

మందుల అమ్మకాలలో అధిక లాభాల కారణంగా ప్రైవేట్ హాస్పిటళ్లు, నర్సింగ్ హోమ్‌లు, పాలిక్లినిక్‌లు చాలా వరకు సొంత ఫార్మసీలను ఏర్పాటు చేసుకుంటున్నాయి. పలు ఫార్మా కంపెనీలు మందుల ఎమ్మార్పీలను అధికంగా ముద్రించి వాటిని ఏజెన్సీలకు రాయితీపై సరఫరా చేస్తున్నాయి. ఆ తర్వాత ఈ ఏజెన్సీలు అవే మందులను ప్రైవేట్ ఆసుపత్రులకు తక్కువ ధరలకు అందిస్తాయి. అయితే ప్రైవేట్ ఆసుపత్రులు తమ సొంత మెడికల్? షాపుల్లో కొన్ని నిర్దిష్ట బ్రాండ్ల మందులను నిల్వ చేస్తాయి. ఈ బ్రాండ్లు బయట అంత తేలికగా లభించవు. దీంతో రోగులు మరో గత్యంతరం లేక అక్కడే ఔషధాలు కొనుగోలు చేయాల్సి వస్తోంది. ప్రైవేట్ హాస్పిటళ్లలోని డాక్టర్లు రాసిన మందుల గురించి తెలుసుకొని పలు ఫార్మసీల నిర్వాహకులు అవే మందులకు ప్రత్యామ్నాయ బ్రాండ్లను నిల్వ చేస్తున్నారు. వాటిని 10 నుంచి 15 శాతం వరకు రాయితీలను అందిస్తున్నట్లు చెబుతున్నారు. ప్రైవేట్ ఆసుపత్రికి సంబంధించిన మెడికల్? దుకాణంలో డిస్కౌంట్లు ఇవ్వకపోవడం, కంపెనీ వేరైనప్పటికీ మెడిసిన్? ఒకటేనని భావించి కొందరు బయటి దుకాణాల నుంచి కొనడానికి మొగ్గు చూపుతున్నారు. ఎమ్మార్పీ మీద ఎలాంటి నియంత్రణలూ లేకపోవడంతో మెడికల్ షాపుల యజమానులు జోరుగా వ్యాపారం చేస్తున్నారు.

## డిసెంబర్ 9న రాష్ట్రవ్యాప్తంగా సెంట్రల్ కిచెన్లు

-మొదటిపేజీ తరువాయి

రూ.4 కోట్ల చెక్కును అందించింది. జున్నార్ సోలార్ సిస్టమ్స్ సీఎండీ శేఖర్‌రెడ్డి, సీఈవో అనిల్‌బాబు, చైన్? ల్యాబ్స్ ప్రతినిధి సమంత డే, వైస్ ప్రెసిడెంట్ బుగత సంతోష్‌కుమార్‌ను సీఎం రేవంత్‌రెడ్డి అభినందించారు.

**క్యాలరీలను లెక్కించడానికి యాప్ వినియోగించాలి**

సెంట్రలైజ్డ్ కిచెన్లన్నింటినీ కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానం చేయనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్?రెడ్డి తెలిపారు. ఆహార నాణ్యత విషయంలో జాగ్రత్తలు పాటించాలని అధికారులకు సూచించారు. విద్యార్థులకు అందించే ఆహార పదార్థాల క్యాలరీలను లెక్కించడానికి యాప్‌లను ఉపయోగించుకోవాలని సీఎం సూచించారు. ప్రాంతాల వారీగా అక్కడి అలవాట్లకు అనుగుణంగా బ్రేక్‌ఫాస్ట్ తయారు చేయాలన్నారు. బ్రేక్‌ఫాస్ట్ వల్ల విద్యార్థులు సమయానికి పాఠశాలకు చేరుకుంటారని సీఎం తెలిపారు. విద్యార్థులు కిచెన్లను సందర్శించేలా చర్యలు తీసుకోవాలని, ఇది శాశ్వతంగా కొనసాగే కార్యక్రమం అయినందువల్ల అధికారులు అత్యంత జాగ్రత్త వహించాలని సీఎం రేవంత్?రెడ్డి స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థుల ట్రాక్ రికార్డును నమోదు చేయాలని సీఎం రేవంత్? అధికారులకు సూచించారు. విద్యార్థుల శారీరక పెరుగుదల, విద్యా పురోగతి వంటి అంశాలను ఎప్పటికప్పుడు రికార్డు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్, హరే కృష్ణ ప్రతినిధి సత్య గౌర చంద్ర దాస్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనకు గాంధీజీ ఆశయాలే కీలకం

-మొదటిపేజీ తరువాయి

ప్రజా పాలనకు ఆయన ఆశయాలే కీలకమని వివరించారు. గాంధీజీ చూపిన సత్యం, అహింస మార్గంలో శాంతి, సామాజిక న్యాయం, సమానత్వం, అభివృద్ధి దిశగా తెలంగాణను ముందుకు తీసుకెళ్లడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. గాంధీజీ ఆశయాలను ఆచరించడమే ఆయనకు మనం అందించే నిజమైన నివాళి అని సీఎం ట్వీట్ చేశారు. గాంధీ జ్ఞాన ప్రతిష్ఠ సంస్థ నేతృత్వంలో ఎల్బీ స్టేడియంలో మహాత్మాగాంధీ జయంతి వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో 1157 చరకాలను గాంధీ జ్ఞాన ప్రతిష్ఠ సంస్థ ప్రదర్శించింది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్, వివేక్ వెంకటస్వామి, పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ హాజరయ్యారు. ?గాంధీ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్?ను ప్రత్యేకంగా పరిశీలించారు.

**అసమానతలు లేని సమాజ నిర్మాణం**

సత్యాగ్రహ ఉద్యమం ద్వారా గాంధీ స్వాతంత్ర్యం సాధించారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. అసమానతలు లేని సమాజం నిర్మించాలని గాంధీ చెప్పారన్న ఆయన, 1924లో అస్పృశ్యతపై గాంధీ నిర్ణయం స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తిని మార్చినట్లు తెలిపారు. హరిజన ఉద్ధరణ పేరుతో సమాజానికి దూరంగా ఉన్న జాతులను ఏకం చేశారని చెప్పారు. హిందూ-ముస్లిం భాయీభాయీ అని ఉద్యమంలోకి తీసుకువచ్చారని, జాతీయ ఉద్యమంతో బ్రిటీష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా పోరాడారని కొనియాడారు. బాపూజీ ఉద్యమం గురించి తెలియని వారు దేశ చరిత్రను వక్రీకరిస్తున్నారని మండిపడ్డారు. గాంధీజీని తక్కువ చేసి చూడాలనే ఆలోచనను బీజేపీ నేతలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. మరోవైపు గాంధీ భవన్‌లోనూ మహాత్మా గాంధీ, లాల్‌బహదూర్‌శాస్త్రి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వారి చిత్రపటాలకు కాంగ్రెస్? నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

**కేసీఆర్ నివాళులు**

జాతిపిత మహాత్మా గాంధీకి బీఆర్?ఎస్? అధినేత, మాజీ సీఎం కేసీఆర్ నివాళులు అర్పించారు. సహనంతో కూడిన ప్రజాస్వామిక పోరాటాల ద్వారా సామాజిక మార్పు సాధించడమే గాంధీజీ ఆశయమని అన్నారు. విద్వేషపూరిత పాలనా పద్ధతులను విడనాడి శాంతి సౌభ్రాతృత్వాలను నెలకొల్పడమే గాంధీజీకి మనం అందిం?చే ఘన నివాళి అని పేర్కొన్నారు. మహాత్మా గాంధీ అనుసరించిన ప్రజాస్వామిక శాంతియుత పోరాట కార్యాచరణ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో తనకు స్ఫూర్తిగా నిలిచిందని చెప్పారు. తెలంగాణ సాధన కోసం తాను ఒంటరిగా ముందడుగు వేసిన నాటి నుంచి నేటి వరకు ఎన్ని కష్టాలొచ్చినా స్థిత ప్రజ్ఞతతో అనుసరిస్తున్న కార్యాచరణలో గాంధీజీ స్ఫూర్తి ఇమిడి ఉందని కేసీఆర్? తెలిపారు.

## వివక్ష లేని సమాజ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యం

-మొదటిపేజీ తరువాయి

కొనియాడారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ, గాంధీజీ చూపిన మార్గంలోనే తమ ప్రభుత్వం పయనిస్తోందని పేర్కొన్నారు. కులమతాలకు అతీతంగా విద్యార్థులందరికీ అంత ర్జాతీయ స్థాయి ప్రమాణాలతో విద్యను అందించాలనే ఉద్దేశంతో 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల'ను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. వివక్షకు తావులేని సమసమాజ నిర్మాణమే ప్రజా పాలన అంతిమ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు.

## నామమాత్రంగానే స్పందన

-మొదటిపేజీ తరువాయి

భాగంగా ఏఎస్‌డీడీ (మృతి చెందిన, చిరునామాలో సంబంధిత వ్యక్తులు లేకపోయిన, శాశ్వతంగా వలస వెళ్లిపోయిన, డూప్లికేట్) వంటి పరిస్థితుల నేపథ్యంలో రాష్ట్రంలో మొత్తం 73.39 లక్షల మంది ఓట్లను తొలగించిన విషయం తెలిసిందే. ఆ ఓట్లలో చాలా వరకు ఎలాంటి విచారణ లేకుండా ఏఎస్‌డీడీ జాబితాలో చేర్చి, వారిని జాబితా నుంచి తొలగించారనే ఆరోపణలు వచ్చాయి. రాజకీయ పార్టీలు కూడా ఓట్ల తొలగింపు అంశంపై పెద్ద ఎత్తున ఆందోళనలు వ్యక్తం చేశాయి.

**క్షేత్రస్థాయిలో పరిస్థితులు భిన్నం**

ఇలాంటి పరిస్థితులు ఎదురైన నేపథ్యంలో మళ్లీ ఫారం-6 ద్వారా కొత్తగా ఓటరుగా నమోదు చేసుకోవాలని ఎన్నికల అధికారులు పిలుపునిచ్చారు. అయితే ఓటర్ల జాబితా నుంచి తొలగిన వ్యక్తులంతా పెద్ద మొత్తంగా దరఖాస్తులు నమోదు చేసుకుంటారని ఎన్నికల అధికారులు భావించారు. కాగా క్షేత్రస్థాయిలో పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయి. నిజానికి ఈ నెల 7 వరకు మాత్రమే ఫారం- 6, 7, 8 దరఖాస్తులు చేసుకునే అవకాశం ఉంది. అయితే గాంధీ జయంతి, వారాంతం సెలవులు పోనూ మిగతా మూడు, నాలుగు రోజుల్లో భారీ ఎత్తున దరఖాస్తులు వస్తాయని అధికారులు ఆశిస్తున్నారు.

**ఫారం-6కు 4.43 లక్షల దరఖాస్తులు**

దీనిలో ముఖ్యంగా ఫారం-6కు గురువారం వరకు 4.43 లక్షల దరఖాస్తులు అందాయి. వాస్తవానికి ఫారం- 6 నుంచి పెద్ద ఎత్తున దరఖాస్తులు వస్తాయని ఎన్నికల అధికారులు, రాజకీయ పార్టీల నాయకులు అంచనా వేశాయి. అయితే ఇప్పటి వరకు ఆశించిన స్థాయిలో దరఖాస్తులు నమోదు కాలేదు. ఎన్నికల అధికారులు ఫారం-6 పత్రాలను అందుబాటులో ఉంచకపోడవం కూడా దీనికి కారణమని ఆరోపణలు వస్తున్నాయి. బీఎల్‌వోల వద్దకు వెళ్లి ఫారం-6 పత్రాలు అడిగితే తమ వద్ద లేవంటూ వారు సమాధానం ఇస్తున్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఉచిత సలహా ఇస్తున్నారు. ఆన్‌లైన్‌లో వివరాలు నమోదులో ఇబ్బందులు తలెత్తుతుండటంతో అనేక మంది కొత్తగా ఓటరు నమోదుకు ఆసక్తి చూపడం లేదని రాష్ట్రంలోని పలు పార్టీల నాయకులు ఆరోపిస్తున్నారు. ఫారం-7 ద్వారా 28,753 దరఖాస్తులు అందాయి. ముసాయిదా జాబితాలో ఉన్న ఏ ఓటరు మీదనైనా అనుమానం ఉంటే తొలగించేందుకు ఫారం-7 ద్వారా ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చు. ఎన్నికల అధికారులు ఫారం- 8 ద్వారా 3.35 లక్షల దరఖాస్తులు అందుకున్నారు. పేరులో సవరణ, చిరునామాలో మార్పులు వంటి వాటికి ఈ పత్రం ద్వారా దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉంటుంది.

**గడువు పొడిగించే ఉద్దేశం లేదు**

సర్ ప్రక్రియ గడువు మళ్లీ పొడిగించే ఉద్దేశం లేదని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈవో) సుదర్శన్ రెడ్డి తెలిపారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా రాష్ట్రంలో 92 లక్షల మందికి నోటీసులు ఇచ్చామని వెల్లడించారు. ఎన్నికల కమిషన్ సర్‌లో కొన్ని మార్పులు చేసిందన్నారు. సర్ ప్రక్రియ జరుగుతున్న రాష్ట్రాల్లో ఫామ్-6తో పాటు డిక్లరేషన్ తీసుకోవాలని ఈసీ ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. సర్? నోటీసులు అందిన వారి వద్దకే బీఎల్‌వోలు వెళ్లి ధ్రువీకరణ పత్రాలు తీసుకుంటారని సుదర్శన్? రెడ్డి తెలిపారు. నోటీసులు అందిన కుటుంబసభ్యులు అందరూ ఉండాల్సిన అవసరం లేదని, ఒకరు వివరాలు ఇస్తే సరిపోతుందని వివరించారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా ఉండేందుకు ఈసీ ఈ మార్పులు చేసిందని చెప్పారు.

# ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోండి

అగ్నిధార న్యూస్ కమన్పూర్

ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలి అని కమాన్ పూర్ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్, జూలపల్లి సర్పంచ్ పోల్ దాసరి వనిత సాయికుమార్, గుండారం సర్పంచ్ జంగిలి పోచాలు, నాగారం పోనగంటి కుమార్, రొంపిగుంట గుమ్మడి శ్రీనివాస్, సిద్ధి పల్లె బంగారు కళ్యాణి మహేష్, గొల్లపల్లి షీలారపు మల్లయ్య, పెంచికలపేట పల్లె మాధవి నారాయణ,

గ్రామపంచాయతీలో శుక్రవారం ఆధ్వర్యంలో ఉపాధి గ్రామసభ, మరియు గ్రామాల్లో చేయబోయే పనులు గతం చేసిన పనులపై గ్రామసభ లు జరిగాయి .గ్రామీణ ప్రాంతాల్లో కూలీలకు ఉపాధి కల్పించడంతో పాటు గ్రామాభివృద్ధికి అవసరమైన పనులను చేపట్టే ఉద్దేశంతో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఉపాధి హామీ)లో చర్చించారు. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో గ్రామ ప్రజలు, కూలీలు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.గ్రామంలో చేపట్టాల్సిన ఉపాధి హామీ పనులపై సమావేశంలో ప్రధానంగా చర్చించారు. కూలీలకు నిరంతరం పని కల్పించడం, గ్రామంలో పారిశుద్ధ్యం, మొక్కల పెంపకం, నీటి సంరక్షణ, కాలువల అభివృద్ధి, గ్రామ రహదారుల అభివృద్ధి తదితర పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని




సూచించారు. అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ఉపాధి హామీ పథకం ద్వారా పని కల్పించేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరారు.అలాగే చేపట్టబోయే పనులను గ్రామ అవసరాలకు అనుగుణంగా ఎంపిక చేసి, పనుల్లో పారదర్శకత పాటించాలని అధికారులు సూచించారు. కూలీలు పనికి హాజరయ్యే విధానం, కూలి చెల్లింపులు, పనుల నిర్వహణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. గ్రామాభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని, గ్రామ సభలో ప్రజలు తమ సమస్యలను తెలియజేసి అవసరమైన పనులను సూచించాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. గ్రామ సభలో వచ్చిన సూచనలు, అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని ఉపాధి హామీ పనుల ప్రణాళిక రూపొందించనున్నట్లు తెలిపారు. ఆయా గ్రామాల్లో ఉపసర్పంచును వార్డు సభ్యులు సంబంధిత అధికారులు గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

# పాత్రికేయుల సమస్యలు పరిష్కరించాలని టీయూడబ్ల్యూజే

## డిమాండ్స్ డే కార్యక్రమం కలెక్టర్ ద్వారా రాష్ట్రపతికి వినతి పత్రం

**రామాయంపేట** దేశవ్యాప్తంగా పనిచేస్తున్న పాత్రికేయుల డిమాండ్లు పరిష్కరిం చాలని ఐజేయూ పిలుపుమేరకు టియూడబ్ల్యూజే ఆధ్వర్యంలో గాంధీ జయంతి సందర్భంగా మెదక్ జిల్లా కేంద్రంలో డిమాండ్స్ డే నిరసన కార్యక్రమం చేపట్టారు.అనంతరం కలెక్టర్ ఎఓ యూనుస్ ద్వారా రాష్ట్రపతికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా టియుడబ్ల్యుజె జిల్లా అధ్యక్షులు ఎ.శంకర్ దయాళ్ చారి మాట్లాడుతూ సమాజంలో పనిచేస్తున్న పాత్రికేయుల డిమాండ్ల దినంగా పాటిస్తున్నట్లు తెలిపారు.సమగ్ర మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు.ఈ రంగాన్ని సమగ్రంగా సమీక్షించి, ఆధునిక యుగానికి అనువైన విధాన సిఫార్సులను రూపొందించడానికి ఒక కొత్త మీడియా కమిషన్‌ను ఏర్పాటు చేయడం అత్యవసరమని తెలిపారు.పాత్రికేయులు,మీడియా సంస్థల భద్రత కోసం ఒక ప్రత్యేక కేంద్ర చట్టాన్ని రూపొందించాలని పేర్కొన్నారు.పత్రికా రంగం భారత ప్రజాస్వామ్యానికి నాల్గవ స్తంభంగా పనిచేస్తుందని స్వతంత్ర, సురక్షితమైన మీడియా వాతావరణం ప్రజాస్వామ్య ఆరోగ్యానికి పునాది.శారీరక దాడులు,ఏకపక్ష నిర్బంధాలు,ఆన్‌లైన్ వేధింపులు,సంస్థాగత బెదిరింపులను ఎక్కువగా ఎదుర్కొంటున్నారని తెలిపారు. మీడియా సిబ్బంది తమ విధులను నిర్భయంగా నిర్వర్తించేలా చూడటానికి,కేంద్ర ప్రభుత్వం పాత్రికేయులను,మీడియా సిబ్బందిని,వార్తా సంస్థలను హింస,అనుచిత అణచివేత నుండి కాపాడే ఒక పటిష్టమైన,స్వతంత్ర జాతీయ చట్టాన్ని ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు.1955, 1958 చట్టాల కింద మొదటగా హామీ ఇవ్వబడిన ప్రత్యేక రక్షణలను తక్షణమే పునరుద్ధరించాలని పేర్కొన్నారు.మీడియా ఉద్యోగుల కోసం రెండు దశాబ్దాల క్రితం 2007లో ఏర్పాటు చేయబడిందని జీవన వ్యయాలు,ద్రవ్యోల్బణం విపరీతంగా పెరిగినప్పటికీ, ప్రభుత్వ,కార్పొరేట్ రంగాలలో జీతాలు ఎప్పటికప్పుడు సవరించబడుతున్నప్పటికీమీడియా కార్మికులకు చట్టబద్ధమైన వేతన నవీకరణలు అందలేదని తెలిపారు.ముద్రణ,ప్రసార



మరియు డిజిటల్ మీడియా సిబ్బందిని కలుపుకొని, న్యాయమైన,ద్రవ్యోల్బణానికి అనుగుణంగా సర్దుబాటు చేయబడిన పరిహార నిర్మాణాలను సిఫార్సు చేయడానికి ఒక కొత్త వేతన మండలిని ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు.రాష్ట్రంలో జర్నలిస్టులకు కాంగ్రెస్ ప్రభుత్వం తన ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీ మేరకు ఇళ్ళు,ఇళ్లస్థలాల సమస్య పరిష్కరించడంతో పాటు ఉద్యోగుల మాదిరిగానే జర్నలిస్టులకు హెల్త్ కార్డులు ఇచ్చి క్యాష్ లెస్ ట్రీట్మెంట్ అందించాలని,జర్నలిస్టులపై నిత్యం జరుగుతున్న దాడులను అరికట్టేందుకు తగిన చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.సంతోష్ కుమార్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డీ.జి. శ్రీనివాస్ శర్మ,ఐజేయూ సభ్యులు మిన్పూర్ శ్రీనివాస్,ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు బొందుగుల నాగరాజు,ప్రెస్ క్లబ్ కోశాధికారి అశోక్, గౌరవ సలహాదారులు ఫారూక్ హుస్సేన్,శ్రీధర్, హరినాథ్,గౌరవ అధ్యక్షులు కామాటి కృష్ణ,సీనియర్ జర్నలిస్టులు,యూనియన్ బాధ్యులు రమేష్ గౌడ్,నగేష్,శివ చరణ్,ప్రకాష్,రామ కృష్ణ గౌడ్,కృష్ణ గౌడ్,రాజశేఖర్, బోనగిరి చంద్రశేఖర్,గోవర్ధన్ రెడ్డి, చింతల రమేష్,ఖయ్యూం, యూసుఫ్ అలీ,సఫ్దర్, హమీద్,రాము పటేరి,నరేందర్, నర్సింహులు,సత్యనారాయణ,బైరవరెడ్డి, రాంచందర్ రెడ్డి,గిరి,శ్రీహరి గౌడ్,కార్తీక్ సాయి,ఆంజనేయులు గౌడ్, సుభాష్,రాఘవులు,జనార్దన్,రఘు,స్వాగత్ రాజు,శ్రీను, రాజ శేఖర్,అల్లాడి శేఖర్,లక్ష్మి నారాయణ,మురళీధర్, సంతోష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# జైలు జీవితం మార్పునకు వేదిక కావాలి

**కరీంనగర్ :** జైలు జీవితం మార్పునకు వేదిక కావాలని గతం గురించి ఆలోచించకుండా ఇక్కడున్న సౌకర్యాలతో స్కిల్స్ పెంచుకుంటూ,చదువు నేర్చుకుంటూ బయటకు వెళ్లిన తర్వాత మంచి పౌరులుగా ఉన్నత స్థాయిలో ఉండేలా బాటలు వేసుకోవాలని కలెక్టర్ చిత్రా మిశ్రా ఖైదీలకు సూచించారు.మహాత్మా గాంధీ జయంతి పురస్కరించుకొని శుక్రవారం జిల్లాకేంద్రంలోని జైలులో ఖైదీల సంక్షేమ దినోత్సవం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథులుగా జిల్లా జడ్జి శివకుమార్, కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే స్థానిక సంస్థలు, శ్రీనివాస్ రెడ్డి రెవెన్యూ హాజరయ్యారు. ఈ సందర్భంగా మహాత్ముడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జ్యోతి వెలిగించి కార్యక్రమం ప్రారంభించారు.ఈ సందర్భంగా జైలు సిబ్బంది ఖైదీల సంక్షేమం, నైపుణ్యాలు పెంచేందుకు అందిస్తున్న శిక్షణ వివరాలు, పెట్రోల్ బంకు, అప్రెంటిషిప్ ద్వారా కల్పిస్తున్న ఉపాధి, వసతి, కౌన్సెలింగ్, వైద్య సౌకర్యాలు వివరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూఖైదీల కుటుంబ సభ్యుల్లో అనారోగ్యం బారిన పడితే అవసరమైన వైద్యసాయం, వారి పిల్లలకు నాణ్యమైన విద్య అందేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు.ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన ద్వారా ఖైదీలకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తున్నట్లు వివరించారు.ఖైదీల సంక్షేమం కోసం జైలు వెల్ఫేర్ సొసైటీ తీసుకుంటున్న చర్యలపై కలెక్టర్ హర్షం వ్యక్తం చేశారు.జైలు జీవితం ఖైదీలలో పరివర్తన తీసుకొచ్చేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా జడ్జి శివకుమార్ మాట్లాడుతూ.సత్యం, అహింస అనే ఆయుధాలు ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు గాంధీజీ అని పేర్కొన్నారు. జైలు అంటే శిక్షించే స్థలం కాదని ఖైదీలను సంస్కరించే ప్రదేశమన్నారు. స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో మహాత్మా గాంధీ ఎన్నో రోజులు జైలు జీవితం గడిపారన్నారు. గాంధీజీ జైలు జీవితంలోనే క్రమశిక్షణ నేర్చుకొని రామాయణం ఇతర పుస్తకాలు చదివి జ్ఞానం పెంచుకున్నారన్నారు. జైలు జీవితం



శిక్షకాలం కాదని ఆధ్యాత్మిక శిక్షణ కేంద్రం అని గాంధీజీ చెప్పినట్లు జడ్జి పేర్కొన్నారు. ఖైదీల సంక్షేమానికి వైద్య సేవలు, ఉల్లాసంగా గడపడానికి యోగ విద్య , ఇతర ఆటల పోటీలు ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. సెక్రటరీ యశ్వంత్ సింగ్ మాట్లాడుతూ.జైలుకు వచ్చిన తర్వాత స్వేచ్ఛ అంటే తెలుస్తుందని కోపం, ప్రతీకారం తగ్గించుకోవాలని ఖైదీలకు సూచించారు. సమస్య వచ్చినప్పుడు ఆందోళన చెందకుండా, భావోద్వేగాలను నియంత్రించుకొని ప్రశాంతంగా ఆలోచించి ముందుకు సాగాలని పేర్కొన్నారు. గతం మన చేతుల్లో లేదని.. మన భవిష్యత్తు ఎలా ఉండాలో నిర్ణయించుకొని ముందుకు సాగాలని ఖైదీలకు సూచించారు. జైలు నుంచి బయటకు వెళ్లేటప్పటికీ మన కుటుంబ సభ్యులకు మనలో మారిన మనిషి కనిపించాలన్నారు.పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ.ఇక్కడున్న సౌకర్యాలు, స్కిల్ డెవలప్మెంట్ శిక్షణను సద్వినియోగం చేసుకొని బాధ్యత కలిగిన మనిషిలాగా బయటకు వెళ్లాలని ఖైదీలకు సూచించారు.కోపంలో నిర్ణయం తీసుకుంటే తర్వాత బాధపడతారని.. కొత్త ఆలోచనలతో మనల్ని మనం ఆవిష్కరించుకోవాలని పేర్కొన్నారు.ఈ సందర్భంగా కళాకారుల పాటలు, చిన్నారుల నృత్యాలు అలరించాయి. అనంతరం పాటల పోటీల్లో ప్రతిప కనబరిచిన ఖైదీలకు బహుమతులు అందించారు.ఈ కార్యక్రమంలో జైలు శాఖ అధికారులు, లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఆరోగ్య కార్డులు మంజూరు చేయాలి

**హామీలు అమలు చేయాలి**

**జర్నలిస్టులకు న్యాయం చేయాలి**

**కామేపల్లి లో గాంధీ విగ్రహం ఎదుట జర్నలిస్టుల నిరసన**

అగ్నిధారన్యూస్ కామేపల్లి, అక్టోబర్ 2 :



జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించడంతో పాటు ఆరోగ్య కార్డులు మంజూరు చేయాలని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా కార్యవర్గ సభ్యులు, కామేపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు చిలుముల రమేష్, ప్రధాన కార్యదర్శి షేక్ ఇబ్రహీం, గౌరవ సలహాదారులు కోటగిరి రాము,సీనియర్ జర్నలిస్ట్ గుండ్ల సుధాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్,ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ (టియుడబ్ల్యూజే – ఐజేయు ) జిల్లా కమిటీ పిలుపు మేరకు ప్రభుత్వం ప్రతి జర్నలిస్టుకు ఇళ్ల స్థలాలు, ఇండ్లు, హెల్త్ కార్డులు, ఇతర సంక్షేమ పథకాలు అందించాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రమైన కామేపల్లి లో శుక్రవారం జర్నలిస్టులు శాంతియుతంగా నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ మేరకు వినతి పత్రాన్ని జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలను వెలుగులోకి తెస్తూ సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం శ్రమిస్తున్న జర్నలిస్టులకు నేటికీ ఇళ్ల స్థలాలు, ఇండ్లు, హెల్త్ కార్డులు అందించకపోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు.గత ప్రభుత్వాలు కూడా ఇళ్ల స్థలాలు ఇస్తామని హామీలు ఇచ్చినా నేటికీ అమలుకు నోచుకోలేదన్నారు.అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇళ్ల స్థలాలు కేటాయించి, పక్కా ఇల్లు, ఆరోగ్య కార్డులు మంజూరు చేయాలని కోరారు.అనారోగ్య సమయంలో జర్నలిస్టుల కుటుంబాలకు ఆర్థిక భారం పడకుండా ఆరోగ్య కార్డుల ద్వారా వైద్య భరోసా కల్పించాలని పేర్కొన్నారు.జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు,ఆరోగ్య కార్డులు కల్పించడం ప్రభుత్వ బాధ్యతగా గుర్తించి తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు, సీనియర్ జర్నలిస్టులు, ప్రెస్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జూలపల్లిలో గాంధీ జయంతి వేడుకలు, వి బి జి రాంజీ గ్రామ సభ






అగ్నిధారన్యూస్ జూలపల్లి

పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ మండలం జూలపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మహాత్మా గాంధీజీ చిత్రపటానికి జూలపల్లి సర్పంచ్ పోలుదాసరి వనితా సాయికుమార్ గ్రామ పంచాయతీ పాలకవర్గంతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సర్పంచ్ పోలుదాసరి వనితా సాయికుమార్ ఆధ్వర్యంలో వి బి జి రాంజీ గ్రామ సభ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గడ్డం రాజమహేందర్, వార్డు సభ్యులు ఉద్దమరి పద్మ, బండి శంకర్, సొప్పరి సంతోష్ కుమార్, పంచాయతీ కార్యదర్శి గుమ్మడి సదయ్య, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, వివో ఏలు ఏఎన్ఎంలు మేటీలు, కారోబార్ బర్ల భూమయ్య, పంప్ ఆపరేటర్ రాజు, ఓదెలు చంద్రయ్య, ఎలక్ట్రీషియన్ శేఖర్, లక్ష్మణ్, గ్రామ పంచాయతీ సిబ్బంది, మహిళలు, గ్రామ ప్రజలు, పెద్దలు, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## కేసీఆర్ కు ఇక రిటైర్మెంటేనా?

**సీఎం రేవంత్ రెడ్డి బిఆర్ఎస్ నాయకుల భూదోపిడి ఆధారాలు చూపించలేదన్నదే బిఆర్ఎస్ నాయకుల బాదట**

**ముందున్నది మొసళ్ల పండగ**

**బిఆర్ఎస్ నాయకులకు ఎందుకంత తొందర**

**సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**

**కరీంనగర్ :** సిరిసిల్లలో సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభ భారీ సక్సెస్ కావడంతో బిఆర్ఎస్ నాయకులు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారని సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.స్థానిక ముఖరంపురలోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం రాబోయే రోజుల్లో సిరిసిల్లను కాంగ్రెస్ గెలుచుకోవడం ఖాయం ఇక్కడి నుండి మంత్రి పదవి ఇస్తామని ప్రకటిస్తే బిఆర్ఎస్ నాయకులు కేటీఆర్ ను ముఖ్యమంత్రిని చేస్తామని ప్రకటించారని మొత్తం మీద భవిష్యత్తులో బిఆర్ఎస్ గెలిచే అవకాశం లేకున్నా ఉమ్మడి జిల్లా బీఆర్ఎస్ నాయకులంతా కలిసి కేసీఆర్ ఇక రటైర్మెంటే అని చెప్పకనే చెప్పారని నరేందర్ రెడ్డి ఎద్దేవా చేశారు.కేసీఆర్ అందుకే ఫాంహౌస్ లో నుండి బయటకు రావడం లేదని అన్నారు.ఒకవైపు బీఆర్ఎస్ నాయకుల భూదోపిడి పై విచారణ జరుగుతుంటే సీఎం రేవంత్ రెడ్డి సిరిసిల్ల మీటింగులో ఆధారాలు చూపించలేదని బిఆర్ఎస్ నాయకులు బాద పడుతున్నారని అన్నీ ఆధారాలు ప్రజల ముందు ఉంచుతారని ముందున్నది మొసళ్ల పండుగ బిఆర్ఎస్ నాయకులకు ఎందుకంత తొందర అని నరేందర్ రెడ్డి మండిపడ్డారు.ఈ విలేఖరుల సమావేశంలో జీడి రమేష్,ఎండి చాంద్,ముక్క భాస్కర్,మహమ్మద్ భారీ,కుర్ర పోచయ్య,షబానా మహమ్మద్,అస్తపురం రమేష్, బషీర్,సాయిరాం,మాసుం ఖాన్,హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## కంప్యూటర్ ఎంబ్రాయిడరీ ఫోటోను కేంద్ర మంత్రి బండి సంజయ్ కు అందజేత..

**జమ్మికుంట :** గాంధీ జయంతి సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, పర్యటనలో బాగంగా జమ్మికుంటకు విచ్చేసిన సందర్భంగా భాను టైలర్ నిర్వాహకులు భాను, శిరీష, అడ్వకేట్ దూడపాక శ్రీనివాస్,లు కంప్యూటర్ ఎంబ్రాయిడరీ మిషన్ పై వేసిన బండి సంజయ్ కుమార్, పోటోను వారికి జ్ఞాపికగా అందజేశారు,

# గాంధీ ఆశయాలను ఆచరించాలి

**శాంతి, అహింస మార్గంలో నడవాలి**

**: కొలిపాక శ్రీనివాస్**



**అగ్నిధార న్యూస్,,( పెద్దపల్లి):**

మహాత్మా గాంధీ చూపిన శాంతి, అహింస మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ కొలిపాక శ్రీనివాస్ అన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని పెద్దపల్లి పట్టణంలోని గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీజీ చూపిన మార్గం నేటి తరానికి ఆదర్శమని, సమాజంలో శాంతి, సామరస్యాన్ని పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. గాంధీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ కుక్క శ్రావణ్‌కుమార్, కౌన్సిలర్ కొలిపాక సంపత్, కుక్క అశోక్, కుక్క కనకరాజు, ఎం.డి. షఫీ, నూనె వెంకటేష్, కుక్క అభినవ్, తిరుమల్ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు ఘన సన్మానం



**స్వచ్ఛ భారత్‌లో భాగంగా బీజేపీ శ్రేణుల కార్యక్రమం**

**అగ్ని ధార న్యూస్,( రామగుండం):**

మహాత్మా గాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రి జయంతులను పురస్కరించుకుని సేవా సంకల్ప అభియాన్‌లో భాగంగా ఎన్టీపీసీ ప్రధాన కూడలిలో పారిశుద్ధ్య కార్మికులను బీజేపీ శ్రేణులు ఘనంగా సన్మానించారు. ఎస్సీ మోర్చా పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి దబ్బేట కమలాకర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి కార్మికులకు శాలువాలు కప్పి అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గాంధీజీ స్వచ్ఛతకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని, లాల్‌బహదూర్ శాస్త్రి సేవా స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. అనంతరం స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించి పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ తోట కుమారస్వామి, మచ్చ విశ్వాస్, కాసిపేట శివాజీ, తడగొండ నర్సయ్య, సిలివేరి అంజి, ఓర్సు రమేష్, గోషిక రమేష్, జుల విజయ్, పల్లికొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ విగ్రహానికి తెలంగాణ రక్షణ సేన ఘన నివాళి

**అగ్నిధార న్యూస్ ,(కరీంనగర్) :**

మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా కరీంనగర్ జిల్లా కోతిరాంపూర్ చౌరస్తాలోని గాంధీ విగ్రహానికి తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా తెలంగాణ రక్షణ సేన జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ.. గాంధీజీ అహింస, శాంతి, సత్యాగ్రహ మార్గాలను ఆచరించి దేశ ప్రజలకు మార్గదర్శకంగా నిలిచారని అన్నారు. స్వాతంత్ర్య సమరంలో ఆయన పోషించిన పాత్రను దేశ ప్రజలు ఎప్పటికీ మరువలేరని పేర్కొన్నారు. గాంధీజీ కలలు కన్న స్వచ్ఛమైన, సమానత్వ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.గాంధీజీ చూపిన సత్యం, అహింస మార్గాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని, ప్రజల్లో ఐక్యత, సోదరభావం, సామాజిక బాధ్యత పెంపొందించేందుకు తెలంగాణ రక్షణ సేన కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి అంకం శివరాణి, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు పిన్నింటి సంగీతారెడ్డి, నగర అధ్యక్షుడు రంగరవేణి లక్ష్మణ్, నాయకులు మ్యాకల తిరుపతి, బసవేణి రాజేందర్, చంటి శ్రీనివాస్, శ్రీరాముల రమేష్, గాలిపల్లి రత్నాకర్‌చారి, నూతి సాయిచరణ్, నగునూరి రమేష్, బండారి అభిరామ్, జంగ అపర్ణసాగర్, కొలిపాక గౌతమి, దాసరి అంజలి తదితరులు పాల్గొన్నారు.

# బాబాసాహెబ్ ఆశయ సాధనే సమతా సైనిక్ దళ్ లక్ష్యం

**విద్య.. పోరాటం.. సంఘటితమే సమాజ ప్రగతికి మార్గం**

**రాష్ట్ర అధ్యక్షుడు రవీందర్ బౌద్**

**అగ్ని ధార న్యూస్,( హైదరాబాద్):**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను ప్రతి పౌరుడికి చేరవేయడమే సమతా సైనిక్ దళ్ లక్ష్యమని ఆ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రవీందర్ బౌద్ అన్నారు. శుక్రవారం నార్సింగిలోని అంబేద్కర్ భవన్‌లో జరిగిన సమతా సైనిక్ దళ్ రాష్ట్ర కమిటీ సమావేశానికి హాజరైన సభ్యులు తొలుత భగవాన్ బుద్ధుడు, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలు సమర్పించి బుద్ధవందనం చేసి సమావేశం ప్రారంభించారు.ఈ సందర్భంగా రవీందర్ బౌద్ మాట్లాడుతూ.. బాబాసాహెబ్ సూచించిన 'ఎడ్యుకేట్, ఎజిటేట్, ఆర్గనైజ్' సూత్రాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. విద్య ద్వారానే సమాజంలో చైతన్యం, హక్కులపై అవగాహన పెరుగుతుందని తెలిపారు. అన్యాయాలపై శాంతియుత పద్ధతిలో పోరాడుతూ ప్రజలంతా సంఘటితమై బలమైన వ్యవస్థను నిర్మించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.విద్య, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం విలువలను సమాజంలో బలోపేతం చేయడమే సమతా సైనిక్ దళ్ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. దేశ ప్రజలందరినీ ఒక్కతాటిపైకి తీసుకురావడానికి సంస్థ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. త్వరలో రాష్ట్ర కమిటీని ప్రకటించనున్నట్లు వెల్లడించారు. ఇందుకోసం వివిధ జిల్లాల నుంచి హాజరైన సభ్యుల పేర్లను నమోదు చేసుకుంటున్నామని చెప్పారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గం సందీప్, రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. దుర్గం నగేష్, డోంగ్రే ప్రవీణ్, ఊప్రే విజయ్, రాంటేకే ప్రతాప్, జెల్ల గోవర్ధన్, జాడే ప్రశాంత్, డోంగ్రే నవీన్, సోనా కామ్డే సంతోష్, పత్తి కరుణాకర్, ప్రభాకర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం జనగణమన ఆలపించడంతో సమావేశం ముగిసింది.

# అమృతమ్మ కుటుంబాన్ని పరామర్శించిన దాసరి ఉష



**అగ్ని ధార న్యూస్ ,(ఓదెల) :**

అనారోగ్యంతో మృతి చెందిన అమృతమ్మ కుటుంబాన్ని పెద్దపల్లి జిల్లా బీసీ జేఏసీ చైర్మన్, బీఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష పరామర్శించారు. పెద్దపల్లి నియోజకవర్గం ఓదెల మండలంలోని ఆమె నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చారు.ఈ సందర్భంగా అమృతమ్మ మృతిపై దాసరి ఉష తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులు మనోధైర్యంతో ఉండాలని ఆకాంక్షించారు.

# ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



**సత్యం, అహింసా మార్గాలు స్ఫూర్తిదాయకం**

**: డా. బి. జనక్ ప్రసాద్**

**అగ్ని ధార న్యూస్,( రామగుండం):**

పారిశ్రామిక కార్మికుల జాతీయ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఆ సంస్థ ప్రధాన కార్యదర్శి డా. బి. జనక్ ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా జనక్ ప్రసాద్ మాట్లాడుతూ.. స్వాతంత్ర్య ఉద్యమంలో గాంధీజీ పోషించిన పాత్రతోపాటు సత్యం, అహింస, శాంతి, సామాజిక సమానత్వం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమన్నారు.గాంధీజీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజంలో ఐక్యత, పరస్పర గౌరవం, సేవాభావాన్ని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. కార్మికుల హక్కులు, గౌరవప్రదమైన జీవనం, సామాజిక న్యాయం కోసం సంఘటితంగా పనిచేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు.శాఖ కార్యదర్శి గుండేటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సంస్థ ప్రధాన కార్యదర్శి వికాస్ కుమార్ యాదవ్, మహిళా అధ్యక్షురాలు శేషారత్నం, లలిత శ్రీ, ఉప ప్రధాన కార్యదర్శి సాగర్, కేంద్ర కార్యదర్శి నవీన్, దశరథం, గని శాఖ కార్యదర్శులు సంపత్, సదానందం, శ్రీనివాస్, పృథ్వి, కుమారస్వామి, రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం నాయకులు, కార్మికులు గాంధీజీ ఆశయాలను కొనసాగిస్తూ కార్మికుల సంక్షేమం, సామాజిక అభివృద్ధికి కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు.

# ప్రజాస్వామ్యాన్ని కాపాడటమే మా పోరాటం

**ఎన్నికల కమిషనర్ల నియామకంలో మరింత పారదర్శకత అవసరం**

**ఎంపీ గడ్డం వంశీకృష్ణ**

**అగ్ని ధార న్యూస్ ,(న్యూఢిల్లీ) :**



దేశ ప్రజాస్వామ్యం, రాజ్యాంగ విలువలు, ప్రతి పౌరుడి ఓటు హక్కును పరిరక్షించడమే తమ పోరాటమని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు. ప్రజలకు ఎన్నికల వ్యవస్థపై సంపూర్ణ విశ్వాసం కలిగేలా మరింత పారదర్శకమైన విధానాలను అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు.పార్లమెంట్‌లో దేశం కోసం ప్రాణత్యాగానికైనా సిద్ధమన్న వ్యాఖ్యలపై స్పందిస్తూ.. దేశానికి ఎవరి ప్రాణత్యాగం అవసరం లేదని, ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని, ప్రతి ఓటు హక్కును కాపాడటమే ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు.ప్రధాన ఎన్నికల కమిషనర్, ఎన్నికల కమిషనర్ల నియామక ప్రక్రియలో మరింత పారదర్శకత ఉండాలని వంశీకృష్ణ కోరారు. 2023లో రూపొందించిన చట్టం ప్రకారం నియామక ఎంపిక కమిటీలో ప్రధానమంత్రి, లోక్‌సభ ప్రతిపక్ష నేత, ప్రధానమంత్రి నామినేట్ చేసే కేంద్ర మంత్రివర్గ సభ్యుడు ఉంటారని తెలిపారు. ఏ ప్రభుత్వం అయినా ఎన్నికల వ్యవస్థపై ఆధిపత్యం చెలాయించలేని విధంగా నియామక వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని సూచించారు.ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో తలెత్తే అనుమానాలు, ఆందోళనలకు ఎన్నికల సంఘం, కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన సమాధానాలు ఇవ్వాలని అన్నారు. ఓటరు తన ఓటు హక్కు కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండకూడదని పేర్కొన్నారు.

ఓటర్లకు సంబంధించిన అంశాల్లో పారదర్శకత, ఫిర్యాదుల పరిష్కారానికి సమర్థవంతమైన వ్యవస్థ, అవసరమైన సందర్భాల్లో అప్పీలు చేసుకునే అవకాశం కల్పించాలని కోరారు. ప్రతి ఓటు విలువైనదని, ప్రతి పౌరుడి ఓటు హక్కు రక్షించబడాల్సిందేనని ఎంపీ గడ్డం వంశీకృష్ణ స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియపై వచ్చే ఆరోపణలు, వివాదాలపై సమగ్ర వివరణ ఇవ్వడం ద్వారా ప్రజాస్వామ్య సంస్థలపై ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయాలని ఆయన కోరారు.

# చందనపూర్‌లో ప్రత్యేక గ్రామసభ



**గ్రామ సమస్యల పరిష్కారానికి ప్రణాళిక రూపొందింపు**

**అగ్ని ధార న్యూస్ ,(రామగిరి):**

గాంధీ జయంతిని పురస్కరించుకుని చందనపూర్‌లో గురువారం ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కొండ మంజుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన సభలో గ్రామంలోని పలు సమస్యలపై చర్చించి, వాటి పరిష్కారానికి అవసరమైన ప్రణాళికను రూపొందించారు.

ఈ సందర్భంగా సర్పంచ్ కొండ మంజుల శ్రీనివాస్ మాట్లాడుతూ మహాత్మాగాంధీ ఆశయాలను కొనసాగిస్తూ గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. గ్రామ సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేందుకు సమష్టిగా కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రజిత రామచందర్, వార్డు సభ్యులు బోగే రాజు, సిరిగిరి సౌదరాయ, ఎండీ తుభసం, రాకేష్, వెంకటేష్ తదితరులతో పాటు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వన్యప్రాణుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**అడవులు, వన్యప్రాణులను కాపాడటంలో ప్రజలు భాగస్వాములు కావాలి**

**ఎఫ్ఆర్ఓ ఎం.వి. నాయక్**

**అగ్నిధార న్యూస్ ,(మంథని):**

వన్యప్రాణుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని మంథని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎం.వి. నాయక్ అన్నారు. శుక్రవారం పెద్దపల్లి డీఎఫ్ఓ ఆదేశాల మేరకు ఖాన్సాయిపేట, భట్‌పల్లి గ్రామాల్లో ఎఫ్ఆర్ఓ నాయక్ ఆధ్వర్యంలో కార్డన్ సెర్చ్, రైడ్ నిర్వహించారు. అనంతరం గ్రామస్తులతో వన్యప్రాణి వారోత్సవాలపై అవగాహన సమావేశం నిర్వహించారు. అడవులను నరకడం, వన్యప్రాణులను వేటాడడం చట్టరీత్యా నేరమని, అటవీ సంపద పరిరక్షణలో ప్రజలు భాగస్వాములు కావాలని నాయక్ సూచించారు. శివ్వారం వన్యప్రాణి అభయారణ్యంలో క్లీనింగ్ కార్యక్రమం నిర్వహించడంతో పాటు ఏక్లాస్‌పూర్ అటవీ ప్రాంతంలో గ్రామస్తులకు అవగాహన కల్పించారు. కార్యక్రమాల్లో పెద్దపల్లి ఎఫ్ఆర్ఓ టి. సతీష్‌కుమార్‌తో పాటు రెండు రేంజ్‌ల డిప్యూటీ రేంజ్ అధికారులు, సెక్షన్ అధికారులు, బీట్ ఆఫీసర్లు పాల్గొన్నారు.



# చలో వరంగల్ సభను విజయవంతం చేయాలి

**బీఎస్పీ సీనియర్ నాయకులు పేగ నరేష్, పిలుపు**

**అగ్నిధార న్యూస్ ,(పెద్దపల్లి) :**



అక్టోబర్ 9న వరంగల్‌లో నిర్వహించనున్న బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) 'రాజ్యాధికార సమరభేరి' బహిరంగ సభను విజయవంతం చేయాలని బీఎస్పీ సీనియర్ నాయకులు బీఎస్పీ సీనియర్ నాయకులు పేగ నరేష్, శుక్రవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుజనులకు రాజకీయ అధికారం సాధించాలనే లక్ష్యంతో బీఎస్పీని బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. బీఎస్పీ వ్యవస్థాపకుడు మాన్యవర్ కాన్షీరాం ఆశయాలు, డా. బీఆర్ అంబేద్కర్ ఆలోచనా విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. సభకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, బహుజన వాలంటీర్లు, కళాకారులు, మేధావులు, కవులు, విద్యావంతులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాసిపేట సామి, వీఆర్ ప్రసాద్, సుందిళ్ల సంతోష్, కైలాస్, కురుమ శ్రీధర్, సిలక భాస్కర్, కాశీమ్, మారేపల్లి రవికుమార్, ఈదునూరి ధర్మరాజు, జనగామ మల్లేశం, తోకల రమేష్, మున్నాభాయ్, కాసర్ల పోచమల్లు తదితరులు పాల్గొన్నారు

# బూడిద గణేష్‌ను పరామర్శించిన ప్రజాసంఘాల నాయకులు



**అగ్ని ధార న్యూస్ ,(మంథని) :** వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ ఇటీవల గుండెకు బైపాస్ శస్త్రచికిత్స చేయించుకుని ఇంటికి చేరుకున్న సందర్భంగా ప్రజాసంఘాల నాయకులు శుక్రవారం ఆయనను పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. గణేష్ త్వరగా కోలుకుని తిరిగి ప్రజాక్షేత్రంలోకి రావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గొర్రెంకల సురేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వేల్పుల సురేష్, కేవీపీఎస్ జిల్లా నాయకుడు మంథని లింగయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకుడు బావు రవి తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి



**మంథని ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు అంకరి కుమార్**

**అగ్ని ధార న్యూస్ ,(మంథని):**

జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రకటించిన పథకాలను వెంటనే అమలు చేయాలని మంథని ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు అంకరి కుమార్ కోరారు. మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా శుక్రవారం గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా అంకరి కుమార్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలన్నారు.అర్హులైన జర్నలిస్టులందరికీ ఎలాంటి షరతులు లేకుండా గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని, ఇళ్ల స్థలాలు, ద్విచక్ర గృహాలు, కుటుంబాలకు రూ.10 లక్షల ఆరోగ్య బీమా కల్పించాలని కోరారు. జర్నలిస్టులపై దాడులను అరికట్టేందుకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని, మంథని ప్రెస్‌క్లబ్ శాశ్వత భవనానికి నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. పనిచేస్తున్న జర్నలిస్టులకు బస్సు పాస్, టోల్ రుసుము మినహాయింపు, సీనియర్ జర్నలిస్టులకు పింఛన్ సౌకర్యం కల్పించాలని కోరారు. అనంతరం సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరుతూ మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్‌కు మరో వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి పోతరాజు సమ్మయ్య, కోశాధికారి తగరం రాజు, సహాయ కార్యదర్శి గంధం అంజిబాబు, సీనియర్ జర్నలిస్టు కొమురోజు చంద్రమోహన్, లక్కాకుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మంథని ఆర్టీసీ డిపోలో ఎన్నికల ప్రచారం



**అగ్ని ధార న్యూస్ ,(మంథని) :**

తెలంగాణ ఆర్టీసీ కార్మిక సంఘాల ఎన్నికల నేపథ్యంలో మంథని ఆర్టీసీ డిపో వద్ద శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు.తెలంగాణ మజ్దూర్ యూనియన్, ఎంప్లాయీస్ యూనియన్, నేషనల్ మజ్దూర్ యూనియన్‌ల ఐక్య కూటమి అభ్యర్థుల తరఫున కార్మికులను కలిసి ఓట్లు అభ్యర్థించారు.ఈ సందర్భంగా కార్మికుల హక్కుల పరిరక్షణ, వేతనాల పెంపు, వేతన సవరణ పరిరక్షణ, ఎనిమిది గంటల పని దినం అమలు తదితర సమస్యలపై ఐక్య కూటమి పోరాడుతుందని నాయకులు తెలిపారు.జోనల్, ప్రాంతీయ నాయకుల ఆధ్వర్యంలో జరిగిన ప్రచారంలో రాష్ట్ర నాయకుడు కె. శంకర్‌రెడ్డి, జోనల్ నాయకులు మన్మోహన్, ప్రాంతీయ నాయకులు ఏవీఆర్ రెడ్డి, కొమ్మ కొమురయ్య యాదవ్‌తోపాటు డిపో నాయకులు కేకే రెడ్డి, గంధం రమేష్, శేఖర్, ఐలయ్య, మునీర్, తిరుపతి, అన్వారీ, కృష్ణ, శ్రీనివాస్, విజేందర్, దేవేందర్, శశిధర్, గడ్డి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలి

**వీబీజీ రామ్‌జీ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్**

అగ్నిధార న్యూస్ ,(తాండూర్) :

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వీబీజీ రామ్‌జీ చట్టాన్ని రద్దు చేసి పాత ఉపాధి హామీ చట్టాన్ని యథావిధిగా పునరుద్ధరించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు డిమాండ్ చేశారు. దేశవ్యాప్త పిలుపులో భాగంగా శుక్రవారం తాండూర్ మండల కేంద్రంలోని ఐబీ సెంటర్ హమాలీ కార్యాలయం వద్ద వ్యవసాయ కార్మిక సంఘం, హమాలీ యూనియన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు ఫైళ్ల ఆశయ్య, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దాగం రాజారామ్ మాట్లాడుతూ.. కొత్త చట్టంలో పనిదినాలు పెంచినప్పటికీ కేంద్ర నిధుల వాటా తగ్గించడం వల్ల రాష్ట్రాలపై అదనపు ఆర్థిక భారం పడుతుందని పేర్కొన్నారు. కూలీలకు వేతనాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని, ఆన్‌లైన్‌లో రెండుసార్లు ఫొటోలు అప్‌లోడ్ చేసే నిబంధనను తొలగించాలని డిమాండ్ చేశారు. పెండింగ్ వేతనాలు చెల్లించాలని, పనిదినాలను 200కు పెంచాలని, రోజువారీ కూలీ రూ.800 చేయాలని, కరువు మండలాలకు ప్రత్యేక పనిదినాలు కల్పించాలని కోరారు. పట్టణ ప్రాంత పేదలకు కూడా ఉపాధి హామీ పనులను విస్తరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ డిమాండ్ల సాధనకు నిర్వహించే ధర్నాల్లో గ్రామీణ పేదలు, కూలీలు పాల్గొని విజయవంతం చేయాలని



పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చింతపురి లక్ష్మణ్, తాండూరు మల్లేష్, తొగరి శ్రీను, రవీందర్, చంద్రగిరి తిరుపతి, ఇందూరు మల్లేష్, కామెర బాబు, కేవీపీఎస్ తాండూర్ మండల అధ్యక్షుడు దుర్గం నాన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ ఆశయాలను యువత కొనసాగించాలి

**గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి**
**సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఇమ్మడి శివ లక్ష్మి జహంగీర్**
**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంపల్లి కరుణాకర్**

అగ్నిధార న్యూస్ సిద్దిపేట జిల్లా



జగదేవపూర్ లోని మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా జగదేవపూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొంపల్లి కరుణాకర్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఇమ్మడి శివలక్ష్మి జాంగిర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సిద్దిపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి సముద్రాల హరినాథ్ హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సత్యం అహింస ధర్మాన్ని ఆయుధంగా మలుచుకొని అఖండ భారతదేశానికి స్వతంత్రం సాధించిన మహనీయుడు జాతిపిత మహాత్మా గాంధీని అన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకత్వం పిలుపు మేరకు శ్రమదాన కార్యక్రమం నిర్వహించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచే కార్యక్రమంలో పాల్గొని ప్రతిరోజూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు సేవలందిస్తున్న పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా సన్మానించి, వారి సేవలకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్త నరసింహారెడ్డి గాల్ రెడ్డి దయాకర్ రెడ్డి గుబ్బ శ్రీనివాస్ అయ్యుబ్,అమర రాము ,అజీస్ ,శ్రీనివాస్ వెంకటేష్ నర్సింలు నర్సింలు సంతోష్,భాను సత్యం శేఖర్ బింగి శేఖర్ కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లింగరావుపల్లిలో ఘనంగా మహాత్మా గాంధీజీ జయంతి వేడుకలు

**సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

లింగరావుపల్లి: తలకొండపల్లి మండలం లింగరావుపల్లి గ్రామంలో జాతిపిత మహాత్మా గాంధీజీ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మహాత్మా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గాంధీజీ దేశ స్వాతంత్ర్య ఉద్యమానికి అందించిన సేవలను గ్రామ ప్రజలు స్మరించుకున్నారు. ఆయన చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలను గుర్తు చేసుకుంటూ, గాంధీజీ ఆశయాలను నేటి తరానికి అందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. మహాత్మా గాంధీజీ సమాజంలో శాంతి, సామరస్యం, సోదరభావం నెలకొల్పేందుకు చూపిన మార్గం అందరికీ ఆదర్శమని గ్రామ ప్రజలు అన్నారు. గాంధీజీ ఆశయాలను కేవలం జయంతి రోజున మాత్రమే కాకుండా నిత్య జీవితంలోనూ ఆచరించాలని ఆకాంక్షించారు. గ్రామ అభివృద్ధికి సమిష్టి కృషి అవసరం గ్రామ అభివృద్ధి కోసం ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. గ్రామంలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు, పారిశుద్ధ్యం, ప్రభుత్వ పథకాల అమలు తదితర అంశాలపై కూడా చర్చించారు. ప్రజా సేవ, సమాజ అభివృద్ధి, పేదల సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా పనిచేయడమే గాంధీజీకి అందించే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ కాసు శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ బూత్కూరి వెంకటరెడ్డి, పంచాయతీ కార్యదర్శి మహేష్, వార్డు సభ్యులు శివలింగం, భాగ్య, రమ్య--ప్రమోద్, శ్రీజ--రాజేష్, సీసీ దీప, ఎఫ్ఏ రాములు, ఆశా కార్యకర్త పద్మ, వీఓఏ సాత్విక, మమత, రబ్బానీ, పార్వతమ్మ, సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలి



**ప్రగతి యువజన సంఘం ఆధ్వర్యంలో జాతిపిత కి ఘన నివాళులు**

అగ్నిధార న్యూస్ ( కల్వకుర్తి)

కల్వకుర్తి మండలంలోని మార్చాల గ్రామంలో జాతిపిత మహాత్మా గాంధీజీ జయంతి వేడుకలను ప్రగతి యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ తలసాని కృష్ణారెడ్డి మహాత్మా గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ తలసాని కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. మహాత్మా గాంధీజీ దేశానికి అందించిన సత్యం, అహింస, శాంతి మార్గాలు నేటి సమాజానికి ఎంతో మార్గదర్శకమని అన్నారు. గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ తమ జీవితంలో అలవరచుకోవాలని సూచించారు.

సమాజంలో శాంతి, సామరస్యం నెలకొల్పడంతో పాటు ప్రజాసేవకు ప్రజలు, ప్రజాప్రతినిధులు నిబద్ధతతో కృషి చేయడమే గాంధీజీకి మనం అందించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. గాంధీజీ చూపిన మార్గంలో నడుస్తూ గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు.

### గ్రామసభలో అభివృద్ధి అంశాలపై చర్చ

గాంధీ జయంతి వేడుకల అనంతరం గ్రామపంచాయతీ ఆవరణలో వీబీజీ రామ్‌జీ, జల జీవన్ మిషన్కు సంబంధించిన అంశాలపై గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో చేపట్టాల్సిన వివిధ అభివృద్ధి పనులు, ప్రభుత్వ పథకాల అమలు, ప్రజలకు అందే ప్రయోజనాలు తదితర అంశాలను గ్రామస్థులకు వివరించారు. గ్రామ అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని, ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామ అవసరాలను గుర్తించి అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రజలు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నిజాముద్దీన్, ఉప సర్పంచ్ నిజాముద్దీ, భాస్కర్ రెడ్డి, వార్డు సభ్యులు వట్టేపు కిషోర్, సికిందర్, ప్రగతి యువజన సంఘం సభ్యులు మహ్మద్ యూసుఫ్ బాబా, అవ గణేష్, ఖాజా మైనుద్దీన్, ఆంజనేయులు, రమేష్, మధు, గణేష్, చారి తదితరులు పాల్గొన్నారు. గ్రామస్థులు, యువజన సంఘం సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహాత్మా గాంధీజీకి ఘనంగా నివాళులర్పించారు.

## సత్యం, అహింస, సేవా మార్గాలే గాంధీజీకి నిజమైన నివాళి

అగ్నిధార న్యూస్ అక్టోబర్ 2: మహమ్మదాబాద్:



మండలం నంచర్ల గ్రామపంచాయతీలో మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచి సుంకిరెడ్డి గాయత్రీ దేవి మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ సత్యం, అహింస, శాంతి మార్గాలను ఆచరిస్తూ దేశ స్వాతంత్ర్య పోరాటానికి నాయకత్వం వహించారని తెలిపారు. గాంధీజీ చూపిన సత్యం, అహింస, సేవా మార్గాలు నేటికీ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు. గాంధీజీ ఆశయాలను కేవలం జయంతి రోజున స్మరించుకోవడం కాకుండా, ఆయన చూపిన విలువలను రోజువారీ జీవితంలోనూ ఆచరించడమే ఆయనకు నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుంకిరెడ్డి శ్రీ గాయత్రీ దేవి, సెక్రెటరీ శ్యామ్, డిప్యూటీ సర్పంచ్ సుమిత్రా లక్ష్మణ్, వార్డ్ నెంబర్స్ ఈ చిన్నారెడ్డి, జి మాధవులు, బిఆర్ఎస్ మాజీ ప్రెసిడెంట్ బిక్షపతి, జి కిష్టయ్య, బాల్ రెడ్డి, సాయి రెడ్డి, తిరుమల్ రెడ్డి, బి రాజు, డి వెంకటయ్య, మున్నూరు రాములు, వి చారి, జె అంజి, బి హనుమంతు, నర్సింలు, చరణ్, కన్నా, శివారెడ్డి, బి అంజయ్య, గ్రామ పెద్దలు యువకులు ఏఈఓ దీప్తి, జిపిఓ, లలిత, ఏఎన్ఎం, కొండమ్మ, అంగన్వాడీ టీచర్స్ సుజాత, మొనమ్మ, మహిళా సంఘాల సభ్యులు,ఆశా వర్కర్లు గ్రామపంచాయతీ సిబ్బంది, పాల్గొన్నారు.

## గాంధీకి దండలు.. గాంధీ ఆశయాలకు దూరం!

**గంగవరం రామకృష్ణారెడ్డి**
**(రచయిత --**



అక్టోబర్ 2 వస్తుంది.. గాంధీజీ గుర్తుకొస్తారు. విగ్రహాలకు పూలమాలలు వేస్తాం.. నివాళులు అర్పిస్తాం.. ఆయన గొప్పతనాన్ని గురించి ప్రసంగిస్తాం. కానీ గాంధీజీ ఆశయాలను మనం ఎంతవరకు ఆచరిస్తున్నామన్నది మాత్రం ప్రశ్నగానే మిగులుతోంది. పదవులపై ఆశ లేకుండా, భారత ప్రజల ఐక్యత, సమైక్యత కోసం తన జీవితాన్నే అంకితం చేసిన మహాత్ముడు గాంధీ. ఆయుధం లేకుండా, రక్తపు చుక్క చిందించకుండా అహింసను ఆయుధంగా చేసుకుని సాగించిన ఆయన పోరాటం ప్రపంచానికి ఒక దిక్సూచిగా నిలిచింది. కానీ నేడు గాంధీజీకి దండలు వేస్తూనే.. ఆయన ఆశయాలకు మాత్రం దూరమవుతున్నామా? కులం, మతం, వర్గం, ప్రాంతం, రాజకీయ పార్టీల పేరుతో సమాజాన్ని విభజించుకుంటున్నామా? అన్నది ఆలోచించాల్సిన సమయం. గాంధీ ఒక వర్గానికి చెందినవారు కాదు. అంబేద్కర్ ఒక వర్గానికి చెందినవారు కాదు. నెహ్రూ, పటేల్, నేతాజీ, మంగళ్ పాండే వంటి మహనీయులూ ఎవరి సొత్తు కాదు. వారి ఆలోచనలు, పోరాట మార్గాలు వేరు కావచ్చు.. కానీ దేశం కోసం చేసిన కృషి మాత్రం భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచింది. అతివాదులైనా.. మితవాదులైనా.. అహింసావాదులైనా.. విప్లవవాదులైనా మార్గాలు వేరైనా లక్ష్యం దేశమే. నేడు మాత్రం ప్రజాసేవ పేరుతో ప్రజల మధ్య విభేదాలు పెంచడం, రాజకీయ ప్రయోజనాల కోసం భావోద్వేగాలను ఉపయోగించుకోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి ఎంతవరకు అనుకూలమో ఆలోచించాలి. గాంధీజీ కలలుగన్న భారతదేశం అంటే ప్రతి మనిషికి గౌరవం ఉండే దేశం. కులం, మతం, డబ్బు, అధికారం కంటే మనిషితనానికి విలువ ఉండే సమాజం. అందుకే ఈ గాంధీ జయంతి రోజున ఒక్క ప్రశ్న వేసుకుందాం గాంధీజీకి పూలమాల వేయడమే నివాళా? లేక గాంధీజీ ఆశయాలను మన జీవితాల్లో ఆచరించడమే నిజమైన నివాళా? పూలమాలలు వాడిపోతాయి.. ప్రసంగాలు ముగుస్తాయి.. కానీ సత్యం, అహింస, ఐక్యత, సోదరభావం మన జీవితాల్లో నిలిచినప్పుడే గాంధీజీకి నిజమైన గౌరవం. గాంధీకి దండలు వేయడం సులభం..గాంధీ ఆశయాలను ఆచరించడం కష్టం!

## మహాత్ముడి ఆశయాలను ఆచరించడమే ఘన నివాళి

**కూకట్‌పల్లి** : మహాత్మా గాంధీ 157వ జయంతి సందర్భంగా కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలోని కేపీహెచ్‌బీ రోడ్ నంబర్?1లో గాంధీజీ విగ్రహానికి సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) కమిషనర్ పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గాంధీజీ దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో మహాత్మా గాంధీ పోషించిన కీలక పాత్రను అధికారులు గుర్తుచేసుకున్నారు. సత్యం, అహింస, శాంతి, స్వచ్ఛత, సామాజిక సమానత్వం వంటి గాంధీజీ ఆశయాలను ప్రజలు ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు.

## గాంధీ ఆశయాలను కొనసాగించాలి



**మత సామరస్యాన్ని కాపాడాలి**
**: సీపీఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం**

అగ్ని ధార న్యూస్,( రామగుండం):

మహాత్మాగాంధీ ఆశయాలను ప్రజలు కొనసాగించాలని, దేశంలో మత సామరస్యాన్ని కాపాడాలని సీపీఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా శుక్రవారం గోదావరిఖని చౌరస్తాలోని గాంధీ విగ్రహానికి సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు గౌతం గోవర్ధన్, నగర కార్యదర్శి కనకరాజుతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సదానందం మాట్లాడుతూ.. స్వాతంత్ర్య ఉద్యమంలో గాంధీజీ అహింసా మార్గంలో పోరాడి దేశానికి స్వేచ్ఛ, స్వాతంత్ర్యం సాధించారని పేర్కొన్నారు. అన్ని మతాల మధ్య సామరస్యాన్ని పెంపొందించేందుకు కృషి చేశారని తెలిపారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ పేరుతో ఓట్ల తొలగింపునకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. ముఖ్యంగా దళితులు, గిరిజనులు, క్రిస్టియన్లు, మైనారిటీల ఓట్లను తొలగించే ప్రయత్నాలను అడ్డుకోవాలని డిమాండ్ చేశారు. ఓట్ల తొలగింపును నిలిపివేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ కార్పొరేటర్ సూర్య, నాయకులు తొడుపునూరి రమేష్‌కుమార్, శనిగరపు చంద్రశేఖర్, కరీం, పడాల కనకరాజు, సిరిసిల్ల మల్లేష్, నూకల మొండి, జగన్, జగదీశ్వర్, సిగ్ర మైసయ్య, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల్లో సత్తా సాటిన రామగుండం పోలీసులు



**7 పతకాలు కైవసం..**
**క్రీడాకారులను అభినందించిన సీపీ**

అగ్నిధార న్యూస్ ,(రామగుండం,):

విధి నిర్వహణతో పాటు క్రీడల్లోనూ రామగుండం పోలీస్ కమిషనరేట్ సిబ్బంది ప్రతిభ చాటారు. హైదరాబాద్‌లోని ఆర్‌బీవీఆర్ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీలో సెప్టెంబర్ 28 నుంచి 30 వరకు జరిగిన 5వ తెలంగాణ పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్--2026 క్లస్టర్--సి పోటీల్లో కాళేశ్వరం జోన్--1 తరఫున పాల్గొన్న రామగుండం పోలీస్ క్రీడాకారులు ఒక రజతం, ఆరు కాంస్య పతకాలు సాధించారు. మొత్తం 17 మంది క్రీడాకారులు పాల్గొనగా.. టేబుల్ టెన్నిస్‌లో ఐదు కాంస్యాలు, బ్యాడ్మింటన్‌లో ఒక రజతం, ఒక కాంస్య పతకం సాధించారు. బ్యాడ్మింటన్ ఓపెన్ సింగిల్స్‌లో కె.సురేష్ రజతం, ఓపెన్ మిక్స్‌డ్ డబుల్స్‌లో కె.సురేష్--కె.విజయ జోడీ కాంస్యం సాధించింది. ఈ సందర్భంగా శుక్రవారం కమిషనరేట్ కార్యాలయంలో సీపీ అంబర్ కిషోర్ ఝా, ఐపీఎస్ క్రీడాకారులను శాలువాలతో సత్కరించి అభినందించారు. క్రీడలు పోలీసు సిబ్బందిలో శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంపొందించడంతో పాటు ఒత్తిడిని అధిగమించేందుకు దోహదపడతాయని తెలిపారు. ప్రతిభ కనబరుస్తున్న క్రీడాకారులకు శాఖ తరఫున అవసరమైన సహకారం అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ కె.శ్రీనివాస్, ఏసీపీలు నాగేంద్రగౌడ్, ప్రతాప్, ఆర్ఐలు మల్లేశం, శేఖర్, రమేష్, సీసీ సందీప్, ఆర్ఎస్ఐలు, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు నవీన్, సభ్యులు వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## దౌలాపూర్ లో ఘనంగా గాంధీ జి జయంతి



**సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు చిలుకూరి మహేందర్ రెడ్డి**
**ఉప సర్పంచ్ పోకల రాంచంద్రం**

అగ్నిధార న్యూస్ సిద్దిపేట జిల్లా

జగదేవపూర్ మండలం దౌలాపూర్ గ్రామంలో గాంధీ జయంతి సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిథిగా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చిలుకూరి మహేందర్ రెడ్డి హాజరైయ్యారు. తదనంతరం గ్రామ పంచాయతీ లో గ్రామ సభ ఉప సర్పంచ్ పోకల రాంచంద్రం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాంధీ జి కలలు కన్నా స్వరాజ్యం దేశ అభివృద్ధి కి గ్రామలే పట్టుకొమ్మలనీ, గాంధీ హింస మార్గంలో కాకుండా అహింస మార్గంలో స్వత్రశీత్యం సిద్ధించ్చిందని పేర్కొన్నారు. యువత గాంధీ జి ఆశయాలను కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ పోకల రాంచంద్రం వార్డు నెంబర్లు జూపల్లి బంగారి కాదుర్ల అనిత కనకయ్య మాజీ ఎంపీటీసీ కొన్నె జయమ్మ మాజీ కో ఆపరేటివ్ బ్యాంకు చైర్మన్ మాస్కూరి చంద్రయ్య ఆత్మ కమిటీ డైరెక్టర్ పుష్ప జూపల్లి మధు బొల్లు మహేష్ ఆకారం నర్సిములు కుకునూరి నారాయణ పంచాయతీ సెక్రటరీ ఐల్లయ్య ఫీల్డ్ అసిస్టెంట్ కృష్ణ బాల్ రాజు నవీన్ అయిత బాల్ రాజు బాలయ్య పోకల ఐల్లయ్య సుధాకర్ సపాయి కార్మికులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జగ్గంపల్లిలో పశు ఆరోగ్య, సంతానోత్పత్తి శిబిరం

అగ్నిధార న్యూస్ అక్టోబరు 2:



మహమ్మదాబాద్ మండలం పరిధిలోని ఎలుకచెరువు తండా జగ్గంపల్లి గ్రామంలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం పశు ఆరోగ్య, సంతానోత్పత్తి శిబిరాన్ని నిర్వహించారు.

శిబిరంలో పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన పశువైద్య సేవలను అందించారు. సుమారు 57 గేదెలు, 11 ఆవులు, 9 మేకలకు వైద్య సేవలు అందించినట్లు అధికారులు తెలిపారు. పశువుల ఆరోగ్యం, సంతానోత్పత్తి, పశుపోషణపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారులు డాక్టర్ అరుణ్‌కుమార్‌రెడ్డి, డాక్టర్ నరేందర్‌యాదవ్, గ్రామ సర్పంచ్ సోమ్లా నాయక్, మండల పశువైద్య సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# ఎంబిబిఎస్ సీటు సాధించిన చిట్టేల గాయత్రి కి ఆర్థిక సాయం చేసిన నాయకులు



**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్:**

మహబూబ్నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండల కేంద్రానికి చెందిన చిట్టేల కిష్టమ్మ బాల కిష్టయ్య దంపతుల కూతురు చిట్టేల గాయత్రి ఎంబిబిఎస్ సీటు సాధించి పటాన్ చెరువు దగ్గర రాజరాజేశ్వరి మెడికల్ కళాశాలలో అడ్మిషన్ తీసుకోవడం జరిగింది. ఆమె చదువు కోసం ఎంతో కొంత ఆర్థిక సహాయం చేద్దాం అని వాట్సాప్ గ్రూప్ లలో మెసేజ్ పెట్టడంతో చాలామంది స్పందించి ఆర్థిక సాయం చేయడం జరిగింది. మొత్తం 30,000 (ముప్పై వేల రూపాయలు) జమ కావడంతో ఈరోజు మహమ్మదాబాద్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో సమావేశం ఏర్పాటు చేసి ఎంబిబిఎస్ సీట్ సాధించిన చిట్టెల గాయత్రిని సన్మానం చేసి 30,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ అడ్వకేట్ ఈ.రాములు మాట్లాడుతూ మంచిగా చదువుకొని జీవితంలో ఉన్నతంగా స్థిరపడాలని తర్వాత సమాజానికి మన వంతుగా సేవ చేయాలని మాట్లాడడం జరిగింది. కార్యక్రమంలో టి పి సి సి ఆర్గనైజింగ్ సెక్రటరీ అడ్వకేట్ ఈ.రాములు మహమ్మదాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేఎం నారాయణ, ఉమ్మడి గండీడ్ మండల మాజీ ఎంపీపీ శాంతి రంగ్యా, గండీడ్ మండల ఎంఈఓ రుద్రారం జనార్ధన్,టిపిసిసి సభ్యులు ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు అనంతయ్య గుప్తా, ఉమ్మడి గండీడ్ మండల కో ఆప్షన్ మాజీ సభ్యులు రహీం, లక్ష్మీకాంత్ రెడ్డి, ముంతాజ్, టీఎస్ యుటిఎఫ్ మహమ్మదాబాద్ మండల అధ్యక్షులు షెగ్గారి వెంకటయ్య, గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు కప్లాపూర్ ఆశన్న, సీనియర్ ఉపాధ్యాయులు పాండు నాయక్,ఉమ్మడి పాలమూరు జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షులు పగిడ్యాల్ బోరు కృష్ణయ్య, మహమ్మదాబాద్ మండల ఎమ్మార్పీఎస్ మాజీ అధ్యక్షులు దానకారి సురేష్, జాతీయ మాలల ఐక్యవేదిక జిల్లా నాయకులు పత్తి గోపాల్, నర్సింలు, మహ్మదాబాద్ మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షులు రుద్రారం కృష్ణయ్య, గండీడ్ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు చిట్లపల్లి మహేందర్, కారో బార్ శివరాములు, రుక్కుంపల్లి దస్తగిరి, హనుమంతు, ఓం ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుర్తిలో అంబేద్కర్ విగ్రహానికి భూమిపూజ..

**50 లక్షల వ్యయంతో విగ్రహ ఏర్పాటు..**

**రైతులకు 150 స్ప్రింక్లర్లు, మహిళా సంఘాలకు 7.23 కోట్ల చెక్కు**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

కల్వకుర్తి మున్సిపాలిటీలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు శుక్రవారం భూమిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. రూ.50 లక్షల వ్యయంతో ఏర్పాటు చేయనున్న అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, నాగర్కర్నూల్ ఎంపీ మల్లు రవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రులు జూపల్లి కృష్ణారావు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తామని తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

**షాపింగ్ కాంప్లెక్స్‌కు అదనపు నిధులు**

కల్వకుర్తిలో నిర్మిస్తున్న షాపింగ్ కాంప్లెక్స్‌కు అవసరమైన అదనపు నిధులను సమకూర్చేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రులు తెలిపారు. అభివృద్ధి పనులు నిధుల కొరతతో నిలిచిపోకుండా అవసరమైన సహకారం అందిస్తామని పేర్కొన్నారు.

**రైతులకు 150 స్ప్రింక్లర్ల పంపిణీ**

కార్యక్రమంలో భాగంగా రైతులకు 150 స్ప్రింక్లర్లను అందజేశారు. వ్యవసాయ రంగంలో నీటిని పొదుపుగా వినియోగించుకునేందుకు సూక్ష్మ సేద్య పద్ధతులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళా సంఘాలకు రూ.7.23 కోట్ల చెక్కుమహిళా సంఘాలకు రూ.7 కోట్ల 23 లక్షల 20 వేల విలువైన చెక్కును మంత్రులు అందజేశారు. మహిళా సంఘాల ఆర్థిక బలోపేతానికి ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని వినియోగించుకుని మహిళలు మరింత స్వయం సమృద్ధి సాధించాలని ఈ సందర్భంగా సూచించారు.ఎస్సీ సంక్షేమానికి ప్రాధాన్యత కల్వకుర్తి నియోజకవర్గంలో ఎస్సీ సంక్షేమానికి సంబంధించిన కార్యక్రమాల అమలుకు ప్రత్యేకంగా కృషి చేస్తామని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుతో రాజ్యాంగ నిర్మాత సేవలు, సమాజానికి ఆయన అందించిన మార్గదర్శకత్వం ప్రజలకు మరింత చేరువ అవుతుందని పలువురు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో, పిసిసి అధికార ప్రతినిధి బాలాజీ సింగ్, మున్సిపల్ చైర్మన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్,





వైస్ చైర్మన్ షానవాజ్ ఖాన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బాల్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్,మున్సిపాల్టీ కౌన్సిలర్ లు సర్పంచులు ఉపసర్పంచ్ నంబూ ఇస్తారీ,ప్రజా ప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా సంఘాల సభ్యులు, రైతులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలి

**చీపునుంతలలో జాతిపిత మహాత్మా గాంధీకి ఘన నివాళులు**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**



తలకొండపల్లి మండలం చీపునుంతల గ్రామంలో జాతిపిత మహాత్మా గాంధీజీ 157వ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గుజ్జుల లక్ష్మమ్మ ఆశన్న మహాత్మా గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గుజ్జుల లక్ష్మమ్మ ఆశన్న మాట్లాడుతూ, మహాత్మా గాంధీజీ దేశానికి అందించిన సత్యం, అహింస, శాంతి మార్గాలు నేటి సమాజానికి ఎంతో మార్గదర్శకమని అన్నారు. గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ తమ జీవితంలో అలవరచుకోవాలని సూచించారు.సమాజంలో శాంతి, సామరస్యం నెలకొల్పడంతో పాటు ప్రజాసేవకు ప్రజలు, ప్రజాప్రతినిధులు నిబద్ధతతో కృషి చేయడమే గాంధీజీకి మనం అందించే నిజమైన నివాళి అని ఆమె పేర్కొన్నారు. గాంధీజీ చూపిన మార్గంలో నడుస్తూ గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. గ్రామసభలో పలు అంశాలపై అవగాహన అనంతరం గ్రామపంచాయతీ ఆవరణలో వీబీజీ రామ్‌జీ, జల జీవన్ మిషన్కు సంబంధించిన అంశాలపై గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో చేపట్టాల్సిన వివిధ అభివృద్ధి పనులు, పథకాల అమలు, ప్రజలకు అందే ప్రయోజనాలు తదితర అంశాలను గ్రామస్థులకు వివరించారు.గ్రామ అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ప్రజలు సహకరించాలని ఈ సందర్భంగా సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు గుజ్జుల మహేష్, మాజీ సర్పంచ్ బండి రఘుపతి, గ్రామ ఉపసర్పంచ్ గుమ్మడి రాజు, గ్రామపంచాయతీ కార్యదర్శి రాములు, వార్డు సభ్యులు వంకురి శ్రీరామ్, గుమ్మడి శారద, చినుకుంట్ల రాజు, మేడముని రాజు, అంగన్‌వాడీ టీచర్ అంజమ్మ, వీఓఏ వంకురి నరసింహ, ఫీల్డ్ అసిస్టెంట్ మనకూరి నరసింహ, గుమ్మడి పెంటయ్యతో పాటు గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దేవాలయాల చోరీ కేసులో 24 గంటల్లో నిందితుడి అరెస్ట్

**రూ.1.65 లక్షల విలువైన చోరీ సొత్తు స్వాధీనం.. సాంకేతిక ఆధారాలతో కేసు ఛేదించిన ఆమనగల్లు పోలీసులు**

**దేవాలయాల తాళాలు పగులగొట్టి బంగారం, వెండి, ఇత్తడి, రాగి వస్తువులను చోరీ**

**నిందితుడిని అరెస్ట్ చేసిన పోలీసులు**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

ఆమనగల్లు మండల కేంద్రంలో పోలీసులు 24 గంటల్లో అరెస్ట్ చేశారు. సాంకేతిక ఆధారాలు, క్లూస్ టీమ్, ఫింగర్‌ప్రింట్ విభాగం సహకారంతో నిందితుడిని గుర్తించిన పోలీసులు అతని వద్ద నుంచి మొత్తం రూ.1.65 లక్షల విలువైన చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నారు.ఆమనగల్లు పోలీస్ స్టేషన్ పరిధిలోని విట్టాయిపల్లి గ్రామ శివారులో, పెంట తండా గేట్ సమీపంలోని హనుమాన్ దేవాలయంలో పూజారిగా పనిచేస్తున్న సభావత్ లక్ష్మణ స్వామి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.ఫిర్యాదు ప్రకారం.. సెప్టెంబర్ 29న రాత్రి 7:30 గంటలకు పూజారి దేవాలయంలో విధులు ముగించుకుని ఇంటికి వెళ్లారు. సెప్టెంబర్ 30న ఉదయం 6 గంటలకు తిరిగి దేవాలయానికి వచ్చి చూడగా గుర్తుతెలియని వ్యక్తులు ఆలయ తాళాలు పగులగొట్టి లోపలికి ప్రవేశించినట్లు గుర్తించారు. హనుమంతుడి విగ్రహానికి సంబంధించిన బంగారు పూత వస్తువు, రాగి చెంబు, రాగి సరువు, ఇత్తడి గంటను దొంగలు అపహరించారు.అదే సమయంలో పక్కనే ఉన్న పెద్దమ్మ దేవాలయం తాళాలు కూడా పగులగొట్టి రెండు రాగి బిందెలు, ఒక గంటను చోరీ చేశారు. దీంతో బాధితుడు ఆమనగల్లు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

**సాంకేతిక ఆధారాలతో నిందితుడి గుర్తింపు**

కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పోలీసులు అక్టోబర్ 1న క్లూస్ టీమ్, ఫింగర్‌ప్రింట్ విభాగం సహకారంతో సంఘటనా స్థలంలో లభించిన ఆధారాలను పరిశీలించారు. సాంకేతిక ఆధారాల ఆధారంగా నిందితుడిని గుర్తించి ఈశ్వర్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించారు. విచారణలో విట్టాయిపల్లి గ్రామ శివారులోని హనుమాన్ దేవాలయం, పెద్దమ్మ దేవాలయంలో తాళాలు పగులగొట్టి వస్తువులను చోరీ చేసినట్లు నిందితుడు వెల్లడించినట్లు పోలీసులు తెలిపారు.అలాగే పెదకొత్తపల్లి, పానగల్లు, గంటరావుపల్లి, కందుకూరు గ్రామాల్లోని దేవాలయాల్లో కూడా వెండి, ఇత్తడి వస్తువులను చోరీ చేసినట్లు విచారణలో వెల్లడైనట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనలకు సంబంధించి గతంలో పెదకొత్తపల్లి, పానగల్లు, కందుకూరు పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదైనట్లు వెల్లడించారు.

**రూ.1.65 లక్షల విలువైన సొత్తు స్వాధీనం**

ఆమనగల్లు పోలీస్ స్టేషన్ కేసుకు సంబంధించి వెండి మీసాలు, వెండి నోరు, వెండి కండ్లు, రెండు ఇత్తడి దీపాలు, ఆరు ఇత్తడి గంటలు, రెండు ఇత్తడి మంగళ హారతులు, ఒక ఇత్తడి శఠగోపం, ఒక మోటార్ సైకిల్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.కడ్తాల్ పోలీస్ స్టేషన్ పరిధికి సంబంధించిన కేసులో ఒక బంగారు పూత వస్తువు, ఒక రాగి చెంబు, ఒక రాగి సరువు, ఒక ఇత్తడి గంట, రెండు రాగి బిందెలను స్వాధీనం చేసుకున్నారు.



స్వాధీనం చేసుకున్న మొత్తం ఆస్తి విలువ సుమారు రూ.1,65,000గా పోలీసులు తెలిపారు.

**నిందితుడి వివరాలు**

అరెస్ట్ అయిన నిందితుడిని పెద్దముక్కల ఈశ్వర్, తండ్రి కృష్ణయ్య, వయస్సు 38 సంవత్సరాలు, వృత్తి కూలీ, గంటరావుపల్లి గ్రామం, పెద్దకొత్తపల్లి మండలం, నాగర్‌కర్నూల్ జిల్లాగా పోలీసులు గుర్తించారు. నిందితుడిని అరెస్ట్ చేసి తదుపరి న్యాయపరమైన చర్యల నిమిత్తం రిమాండ్‌కు తరలించారు.

**ఉన్నతాధికారుల పర్యవేక్షణలో కేసు ఛేదన**

ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ పర్యవేక్షణలో, మహేశ్వరం డీసీపీ శ్రీ కె. నారాయణ రెడ్డి, ఐపీఎస్ పర్యవేక్షణలో, ఏసీపీ శ్రీ ఎస్. జానకి రెడ్డి మార్గదర్శకత్వంలో ఆమనగల్లు పోలీస్ ఇన్‌స్పెక్టర్ ఎస్. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కేసును ఛేదించారు. ఈ కేసు దర్యాప్తులో ఏఎస్ఐ రామ్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ రాజేందర్, పోలీస్ కానిస్టేబుళ్లు శివకుమార్, మల్లయ్య తదితర సిబ్బంది పాల్గొన్నారు.కేసు ఛేదనలో చాకచక్యంగా వ్యవహరించిన పోలీసు సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు. వారికి తగిన రివార్డులు అందజేయనున్నట్లు అధికారులు తెలిపారు.

## గాంధీజీ చూపిన సత్యం, అహింస మార్గంలో నడవాలి



**అభివృద్ధి, పారిశుద్ధ్యం, మంచినీటిపై చర్చ**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

వెల్దండ మండల కేంద్రంలో మహాత్మా గాంధీజీ జయంతి సందర్భంగా వెల్దండ గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం ప్రత్యేక గ్రామసభను ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ గ్రామసభలో ముందుగా మహాత్మా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ, మహాత్మా గాంధీజీ చూపిన సత్యం, అహింస మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని పిలుపునిచ్చారు. గాంధీజీ ఆశయాలను ఆచరణలో పెట్టడం ద్వారా సమాజంలో శాంతి, సామరస్యం, ఐక్యత మరింత బలోపేతం అవుతాయని అన్నారు.గ్రామ అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. పారిశుద్ధ్య నిర్వహణలో పంచాయతీ సిబ్బందికి ప్రజలు సహకరించాలని సూచించారు.

**గ్రామ అభివృద్ధి అంశాలపై చర్చ**

ప్రత్యేక గ్రామసభలో గ్రామంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు, పారిశుద్ధ్య నిర్వహణ, మంచినీటి సరఫరా తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. గ్రామ ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను మెరుగుపరిచేందుకు చేపట్టాల్సిన చర్యలపై ప్రజాప్రతినిధులు, అధికారులు చర్చించారు.అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు తీసుకుంటామని సర్పంచ్ తెలిపారు. అర్హులైన ప్రజలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.గ్రామ సమస్యలను గ్రామసభ దృష్టికి తీసుకువచ్చి, వాటి పరిష్కారానికి సమిష్టిగా కృషి చేయాలని ఈ సందర్భంగా పలువురు సూచించారు.పెద్ద సంఖ్యలో పాల్గొన్న ప్రజాప్రతినిధులుఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎర్ర శ్రీనివాస్ ముదిరాజు, మండల పశువైద్యాధికారిణి వనజ, పంచాయతీ కార్యదర్శి ఎ. గిరి గౌడ్, వార్డు సభ్యులు పాలాది మల్లీశ్వరి రంగనాథం, పసునోజు వాణి పురుషోత్తం, గోసుల కొండల్, గుద్దటి కిష్టల్, ముదికొండ కవిత రమేష్, మారేపల్లి మంజుల శ్రీను, పిల్లి దేవేందర్, బాదేపల్లి రమేష్, రేవల్లి మానస రాజు, రవీందర్ రెడ్డి, ఎం.డి. రషీద్, కొయ్యల పుల్లయ్య, తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే గ్రామ పెద్దలు, మహిళా సంఘాల సభ్యులు, యువకులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక గ్రామసభలో పాల్గొన్నారు.

## దేవునిపడకల్‌లో ప్రత్యేక గ్రామసభ



**ఉపాధి హామీ పనులు, ఇంకుడు గుంతలపై గ్రామస్థులకు అవగాహన**

**సర్పంచ్ కానుగుల అనిత మల్లేష్**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

తలకొండపల్లి మండలంలోని దేవుని పడకల్ గ్రామంలో వీబీ-జీ రామ్-జీ ప్రత్యేక గ్రామసభను గ్రామ సర్పంచ్ కానుగుల అనిత మల్లేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. గురువారం నిర్వహించిన ఈ ప్రత్యేక గ్రామసభలో మహాత్మా గాంధీజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మహాత్మా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామ అభివృద్ధి, ఉపాధి హామీ పథకం కింద చేపట్టాల్సిన వివిధ పనులపై గ్రామస్థులతో చర్చించారు.ఉపాధి హామీ పనులపై అవగాహన ఉపాధి హామీ పథకం కింద గ్రామంలో చేపడుతున్న వివిధ రకాల పనులు, కూలీలకు కల్పించే పని దినాలు, పనుల ఎంపిక, అమలు విధానం తదితర అంశాలను గ్రామస్థులకు అధికారులు, ప్రజాప్రతినిధులు వివరించారు.ముఖ్యంగా ఇంకుడు గుంతల నిర్మాణం వల్ల కలిగే ప్రయోజనాలను గ్రామస్థులకు వివరించారు. వర్షపు నీటిని భూమిలోకి ఇంకేలా చేయడం ద్వారా భూగర్భ జలాలను పెంపొందించుకోవచ్చని, ప్రతి కుటుంబం, గ్రామంలో అందుబాటులో ఉన్న ప్రాంతాల్లో ఇంకుడు గుంతల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.విలేజ్ మ్యాప్ ద్వారా పనుల వివరాలు గ్రామంలో చేపడుతున్న, భవిష్యత్తులో చేపట్టనున్న ఉపాధి హామీ పనులను గ్రామస్థులకు స్పష్టంగా తెలియజేసేందుకు విలేజ్ మ్యాప్ రూపొందించి ప్రదర్శించారు. గ్రామంలోని ఏయే ప్రాంతాల్లో ఏయే పనులు చేపడుతున్నారనే విషయాన్ని మ్యాప్ ద్వారా వివరించారు.గ్రామ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను గుర్తించి, వాటిని ప్రాధాన్యత క్రమంలో చేపట్టాలని ఈ సందర్భంగా చర్చించారు.పారిశుధ్య సిబ్బందికి శానిటేషన్ కిట్లు అందజేత గ్రామ పంచాయతీ పారిశుధ్య సిబ్బందికి శానిటేషన్ కిట్లు అందజేశారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుధ్య సిబ్బంది చేస్తున్న సేవలను అభినందిస్తూ వారిని శాలువాలతో సన్మానించారు.గ్రామంలో పరిశుభ్రత, పారిశుధ్య నిర్వహణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో, ఉప సర్పంచ్ అంబటి వెంకటేష్, వార్డు సభ్యులు స్వామి గౌడ్, కడమోని రాము, అంబటి లక్ష్మయ్య, కానుగుల మాధవి మల్లేష్, రాజమోని జ్యోతి లక్ష్మయ్య, మధూరి మాధవి మహేష్, రాజమోని మంజుల శ్రీనివాస్, మండల సమాఖ్య అధ్యక్షురాలు కానుగుల స్రవంతి, అంగన్‌వాడీ టీచర్ తుమ్మల బౌరమ్మ, ఆశా కార్యకర్త యాదబాయి, వీఓఏ కానుగుల బాలకిష్టయ్య, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి డీఎన్ఆర్ ఆర్థిక చేయూత

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**



ఊర్కొండ మండలంలోని బొమ్మరాజుపల్లి గ్రామానికి చెందిన యాదగిరి అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మాధారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ మండల పార్టీ మాజీ కార్యనిర్వహణ అధ్యక్షుడు ద్యాప నిఖిల్ రెడ్డి డీఎన్ఆర్ మృతుని కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలిచారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకుల ద్వారా మృతుని కుటుంబానికి రూ.5,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆపద సమయంలో పేద కుటుంబాలకు తనవంతు సహాయాన్ని అందిస్తూ అండగా నిలుస్తున్న ద్యాప నిఖిల్ రెడ్డి సేవలను స్థానికులు అభినందించారు. మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన డీఎన్ఆర్, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. కష్టకాలంలో బాధిత కుటుంబాలకు సహాయం అందించడం ద్వారా మానవత్వాన్ని చాటుకోవాలని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డీఎన్ఆర్ యువసేన సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీజీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**సత్యం, అహింసలకు ప్రతీక మహాత్మా గాంధీ**
**కడ్తాలలో ఘనంగా గాంధీజీ 157వ జయంతి వేడుకలు**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

మహాత్మా గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని సాధించడంతో పాటు ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, తలకొండపల్లి మాజీ జడ్పీటీసీ ఉప్పల వెంకటేష్ గుప్తా, డీసీసీబీ డైరెక్టర్, ఆమనగల్లు--కడ్తాల సింగిల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా అన్నారు. కడ్తాల మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహాత్మా గాంధీజీ 157వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కడ్తాల పట్టణంలోని గాంధీజీ విగ్రహానికి ఉప్పల వెంకటేష్ గుప్తా, గంప వెంకటేష్ గుప్తా, కౌన్సిలర్ పాపిశెట్టి రాము తదితర నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సత్యం, అహింస, స్వచ్ఛత అనే సూత్రాలను పాటిస్తూ దేశ స్వాతంత్ర్య ఉద్యమానికి మహాత్మా గాంధీజీ నాయకత్వం వహించారని గుర్తు చేశారు. అహింసా మార్గంలో ప్రజలను ఏకం చేసి బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ఉద్యమాన్ని నడిపిన మహనీయుడిగా గాంధీజీ చరిత్రలో నిలిచిపోయారని కొనియాడారు. గాంధీజీ చూపిన సత్యం, అహింసా మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని, సమాజంలో శాంతి, సామరస్యం, స్వచ్ఛతను పెంపొందించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్య సాధనకు ప్రజలు భాగస్వాములు కావాలని అన్నారు. దేశ అభివృద్ధితో పాటు గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా గాంధీజీ



ఆశయాలను ఆచరణలోకి తీసుకురావచ్చని పేర్కొన్నారు.

**సామాజిక సేవా కార్యక్రమాలు**

జయంతి వేడుకల సందర్భంగా నాయకులు, ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల ఆవరణలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు సందేశం ఇచ్చారు. అనంతరం ఆసుపత్రిలోని రోగులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు.

గాంధీజీ జయంతిని కేవలం వేడుకలకే పరిమితం చేయకుండా ప్రజాసేవా కార్యక్రమాలతో నిర్వహించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. భారీగా పాల్గొన్న నాయకులు, ప్రజలుఈ కార్యక్రమంలో సర్పంచ్ బిక్షపతి, ఉపసర్పంచ్ యాదగిరి రెడ్డి, మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, వార్డు సభ్యులు లక్ష్మమ్మ మల్లయ్య, నూర్జహాన్ బేగం జహంగీర్, కృష్ణవేణి రమేష్, ఎర్రోళ్ల రాఘవేందర్, మమతా మహేష్, భాను కిరణ్, కొప్పు వసంత కృష్ణ, దుడ్డు పుల్లమ్మ నాగరాజు, మాదారం గణేష్ గౌడ్, మంకీ మహేష్, ముత్తికృష్ణ, విజయ్ కుమార్, ఎం. రవి నాయక్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు. అలాగే బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కంబాలపల్లి పరమేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శంకర్, మాజీ ఉపసర్పంచ్ రామకృష్ణ, సీనియర్ నాయకులు గంప శ్రీనివాస్ గుప్తా, సింగిల్ విండో డైరెక్టర్ జోగు వీరయ్య, ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అర్థం వాసుదేవ్ గుప్తా, ప్రధాన కార్యదర్శి రామకృష్ణ గుప్తా, యువజన సంఘం అధ్యక్షుడు వీరేంద్ర గుప్తా, రవికుమార్ గుప్తా, రమేష్ గుప్తా, లక్ష్మణ్, ప్రకాష్, గంప చంద్రయ్య, గంప వీరయ్య, చేగురి వెంకటేష్, బోగారం వీరేశం, జూలూరు రమేష్, జి. సత్యనారాయణ, రాజశేఖర్, సాయికుమార్, వంశీకుమార్, జూలూరు శరత్, భరత్, సంద కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలి సంఘం అధ్యక్షుడు అమృతం పాండు, గూడూరు నరేందర్ రెడ్డి, అశోక్ రెడ్డి, గణేష్, హెచ్.ఆర్. మహేష్, చందోజి, చేగురి రాము, బాచిరెడ్డి వెంకటరెడ్డి, బాచిరెడ్డి అశోక్ రెడ్డి, కంబాలపల్లి అంజి, సిద్దిగారి సురేష్, ఒగ్గు మహేష్, లాయక్ అలీ, యాదిరెడ్డి, సాయిరెడ్డి, గ్రామ పెద్దలు, మహిళలు, ఆర్యవైశ్య సంఘం సభ్యులు, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొని గాంధీజీకి ఘన నివాళులు అర్పించారు.

# చిన్నారుల ఆరోగ్యకర ఎదుగుదలకు 'తొలిముద్ద'

**కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే కసిరెడ్డి**
**కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటీల్**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని నివారించి, వారి ఆరోగ్యకరమైన ఎదుగుదలకు అవసరమైన పోషకాలను అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'తొలిముద్ద' కార్యక్రమం కల్వకుర్తిలో ప్రారంభమైంది. కల్వకుర్తి పట్టణంలోని 7వ వార్డు హరిజనవాడ కాలనీలో ఉన్న 2వ అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం ఈ కార్యక్రమాన్ని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటీల్, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ బృంగి రత్నమాల, డీఆర్వో పాండు తదితరులతో కలిసి ఎంపీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా తొలిరోజు అంగన్వాడీ కేంద్రానికి వచ్చిన చిన్నారులకు కిచిడీ, ఉప్మా, ఉడకబెట్టిన గుడ్లు అందించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. చిన్నారులకు రుచికరమైన, నాణ్యమైన, పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించడం ద్వారా వారి శారీరక, మానసిక వికాసానికి అవసరమైన పోషకాలను అందించడమే 'తొలిముద్ద' కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు.

**చిన్నారుల పోషణపై ప్రత్యేక శ్రద్ధ అవసరం: ఎంపీ మల్లు రవి**

ఎంపీ డాక్టర్ మల్లు రవి మాట్లాడుతూ.. చిన్నారుల పోషణ అనేది భవిష్యత్ తరాల ఆరోగ్యంతో ముడిపడి ఉన్న ముఖ్యమైన అంశమని అన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు పౌష్టికాహారం అందించడంతో పాటు, వారి ఎదుగుదలను నిరంతరం పర్యవేక్షించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పోషకాహార కార్యక్రమాలు ప్రతి అర్హుడైన చిన్నారికి చేరేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అంగన్వాడీ చిన్నారుల నుంచి ఇంటర్మీడియట్ విద్యార్థుల వరకు అల్పాహారం, మధ్యాహ్న భోజనం వంటి కార్యక్రమాలను అమలు చేసేలా చర్యలు చేపడుతోందని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలకు సహకారం



అందిస్తాం: ఎమ్మెల్యే కసిరెడ్డి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ,పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే ప్రతి చిన్నారికి 'తొలిముద్ద' కార్యక్రమం పూర్తి ప్రయోజనం అందేలా స్థానికంగా అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. చిన్నారుల ఆరోగ్యం, పరిశుభ్రత, పోషకాహారంపై తల్లిదండ్రుల్లో కూడా అవగాహన పెంచాల్సిన అవసరం ఉందన్నారు. అంగన్వాడీ కేంద్రాలు చిన్నారులకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించే కేంద్రాలుగా మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు.

**ఆహారం నాణ్యతపై ప్రత్యేక దృష్టి: కలెక్టర్**

జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటీల్ మాట్లాడుతూ, 'తొలిముద్ద' కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు అందించే ఆహారం నాణ్యత, పరిమాణం, నిర్ణయించిన మెనూ అమలు వంటి అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాల్లో ఆహార పదార్థాల నిల్వ, తయారీ, పంపిణీ ప్రక్రియలను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని సూచించారు. చిన్నారుల ఆరోగ్య పరిస్థితి, పోషక స్థాయిని ఎప్పటికప్పుడు గుర్తిస్తూ అవసరమైన సేవలను అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. చిన్నారులకు ఇంటి వద్ద కూడా పోషక విలువలు కలిగిన ఆహారం అందించడంపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో 'తొలిముద్ద' కార్యక్రమం పటిష్టంగా అమలు జరిగేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో, పి సి సి అధికార ప్రతినిధి బాలాజీ సింగ్,మున్సిపల్ చైర్‌పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్,వైస్ చైర్మన్ షానవాజ్ ఖాన్, మున్సిపల్ కౌన్సిలర్ లు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బాల్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్, వివిధ గ్రామాల సర్పంచులు ఉపసర్పంచ్ నంబూ ఇస్తారీ స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబంధిత శాఖల అధికారులు, అంగన్వాడీ కార్యకర్తలు, సిబ్బంది, చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుర్తిలో ఘనంగా మహాత్మా గాంధీ విగ్రహావిష్కరణ

**జాతిపిత ఆశయాలను కొనసాగించాలని మంత్రుల పిలుపు**

అగ్నిధార న్యూస్ (కల్వకుర్తి)

జాతిపిత మహాత్మా గాంధీజీ జయంతిని పురస్కరించుకుని కల్వకుర్తి మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీజీ విగ్రహాన్ని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి, జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ కలిసి ఘనంగా ఆవిష్కరించారు.

మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో సుమారు రూ.10 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన గాంధీజీ విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం ప్రజాప్రతినిధులు, అధికారులు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గాంధీజీ దేశ స్వాతంత్ర్య సాధన కోసం చేసిన పోరాటాన్ని, ఆయన అనుసరించిన సత్యం, అహింస, శాంతి, సత్యాగ్రహ సిద్ధాంతాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ మహాత్మా గాంధీజీ ఆశయాలు, సిద్ధాంతాలు నేటి తరానికి కూడా స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. గాంధీజీ చూపిన సత్యం, అహింస మార్గంలో ప్రతి ఒక్కరూ పయనిస్తూ సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, సామాజిక బాధ్యతలను పెంపొందించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో గాంధీజీ పోషించిన పాత్రను, ప్రజలను ఏకం చేసి అహింసా మార్గంలో



ఉద్యమాన్ని నడిపించిన తీరును ఈ సందర్భంగా నాయకులు గుర్తు చేసుకున్నారు. గాంధీజీ బోధించిన విలువలను భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ అధికార ప్రతినిధి బాలాజీ సింగ్, కల్వకుర్తి మున్సిపల్ చైర్‌పర్సన్ బృంగి రత్నమాల, ఆనంద్ కుమార్, వైస్ చైర్మన్ షానవాజ్ ఖాన్, ఆర్య వైశ్య సంఘం రాష్ట్ర నాయకులు జూలూరి రమేష్ బాబు, మున్సిపల్ కౌన్సిలర్లు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి, వెల్దండ సర్పంచ్ మట్ట యాదమ్మ--వెంకటయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బాల్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్, వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, నంబూ ఇస్తారీ, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలి



**పడకల్ గ్రామ సర్పంచ్ దోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

తలకొండపల్లి మండలం పడకల్ గ్రామంలో జాతిపిత మహాత్మా గాంధీ 157వ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ దోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సునీత ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, మహాత్మా గాంధీ చూపిన అహింస, సత్యం, శాంతి మార్గాలు నేటి సమాజానికి ఎంతో మార్గదర్శకమని అన్నారు. గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ తమ జీవితంలో ఆచరించాలని సూచించారు. సమాజంలో శాంతి, ప్రజాసేవ కోసం ప్రజలు, నాయకులు నిబద్ధతతో కృషి చేయడమే గాంధీజీకి అందించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు.

**గ్రామసభ నిర్వహణ**

అనంతరం గ్రామపంచాయతీ ఆవరణలో వీబీజీ రామ్‌జీ, జల జీవన్ మిషన్ అంశాలపై గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా కార్యక్రమాలకు సంబంధించిన పలు అంశాలను గ్రామ ప్రజలకు అధికారులు, ప్రజాప్రతినిధులు వివరించారు. గ్రామాభివృద్ధి, ప్రజలకు అందుతున్న ప్రభుత్వ పథకాలు, తాగునీటి సదుపాయాలపై చర్చించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ రాఘవేందర్ గౌడ్, గ్రామపంచాయతీ కార్యదర్శి రమాదేవి, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తలకొండపల్లిలో ఘనంగా గాంధీజీ లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు



**చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించిన కాసు శ్రీనివాస్ రెడ్డి**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

తలకొండపల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద జాతిపిత మహాత్మా గాంధీజీ జయంతి, మాజీ ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మహాత్మా గాంధీజీ, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మహాత్మా గాంధీజీ దేశ స్వాతంత్ర్య సాధన కోసం చేసిన పోరాటాన్ని, ఆయన బోధించిన సత్యం, అహింస, శాంతి, సత్యాగ్రహ సిద్ధాంతాలను స్మరించుకున్నారు. అదేవిధంగా మాజీ ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి దేశానికి అందించిన సేవలను, ఆయన నిరాడంబర జీవితం, దేశభక్తి, క్రమశిక్షణను గుర్తు చేసుకున్నారు. దేశం కోసం గాంధీజీ, లాల్ బహదూర్ శాస్త్రి చేసిన సేవలు చిరస్మరణీయమని, వారి ఆశయాలు, సిద్ధాంతాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని నాయకులు పేర్కొన్నారు. వారి బాటలో నడుస్తూ సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమవంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొని మహనీయులకు ఘనంగా నివాళులర్పించారు.

## మహాత్మా గాంధీ అడుగుజాడల్లో యువత నడవాలి



**జగదేవపూర్ లో గ్రామ సభ**
**సర్పంచ్ పనుగట్ల శ్రీనివాస్ గౌడ్**

అగ్నిధార న్యూస్ సిద్దిపేట జిల్లా

జగదేవపూర్ మండల కేంద్రంలో మేజర్ గ్రామపంచాయతీ లో సర్పంచ్ పనుగట్ల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి సందర్భంగా మహాత్మా గాంధీ జి చిత్రపటానికి పూలల మాలలు వేసి నీవలర్పించారు.గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలను బానిసలుగా మారకుండా అందరి బాధ్యత గా భావించాలని గ్రామంలో బాల్య వివాహాలు అరికట్టే విధంగా పాలక వర్గం బాధ్యతగా ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ మచ్చ గణేష్ ఈవో విద్యావికాస్ రెడ్డి వార్డు నెంబర్లు బచ్చలి భాస్కర్ సంధ్య సాయి కుమార్ బత్తిని శ్రీనివాస్ మచ్చ బాబు ఎండీ ఇస్మాయిల్ వెంకటేష్ శ్రీలత చంద్రం బాలనర్సయ్య కొంపల్లి నర్సింలు మాజీ ఎంపీటీసీ కొత్త కవిత శ్రీనివాస్ రెడ్డి బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బుద్ద నాగరాజు వేటారీ డాక్టర్ శ్వేతా దాచారం కనకయ్య జితేందర్ ఆశ వర్కర్లు అంగన్వాడీ టీచర్స్ ఫీల్డ్ అసిస్టెంట్ సాంబయ్య ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ చీరల పంపిణీ

**కరీంనగర్ :** బతుకమ్మ పండుగ సందర్భంగా సీతారాంపూర్ 23వ డివిజన్ బృందావన్ కాలనీలో పేద మహిళలకు కార్పొరేటర్ గుమ్మడి రాజ్ కుమార్ చీరలను పంపిణీ చేశారు. ప్రతి సంవత్సరం కొనసాగిస్తున్న సంప్రదాయంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డలను తన కుటుంబ సభ్యులుగా భావిస్తూ ప్రజల సంతోషంలో భాగస్వామి కావడం ఆనందంగా ఉందన్నారు. ప్రజలకు అండగా నిలిచి సేవ చేయడమే తన లక్ష్యమని తెలిపారు.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com